# కర్నూలు | నంద్యాల వార్త

6 అక్టోబర్ , 2024 ఆదివారం పేజీలు 4


## చంద్రఘంట అలంకారంలో.. భ్రమరాంబాదేవి

: రావణ వాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు

శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబర్05,ప్రభాతవార్త

దసర మహోత్సవాలలో భాగంగా మూడవ రోజైన శనివారంనాడు ఉదయం అమ్మవారికి ప్రాతకాల పూజలు, విశేషకుంకుమార్చనలు,నవావరణార్చనలు,జపానుష్టానాలు,పారాయణలు,సూర్యనమస్కారములు,చండీహోమం,పంచాక్షరి,బ్రామరి,బాల జపానుష్టానములు, చండీపారాయణ, చతుర్వేద పారాయణలు,కుమారి పూజలు జరిపించబడ్డాయి.అనంతరం రుద్రహోమం,రుద్రయాగాంగజపములు,రు ద్రపారాయణలు జరిపించబడ్డాయి.అదే విధంగా ఈ సాయంకాలం జపములు, పారాయణలు,నవావరణార్చన,కుంకుమార్చన,చండీహోమం జరిపించబడ్డాయి.రాత్రి 9.00గంటల నుండి కాళరాత్రిపూజ, అమ్మవారి ఆస్థాన సేవ,సువాసినీపూజలు జరిగాయి.

**కుమారిపూజ:** దసర మహోత్సవాలలో భాగంగా ప్రతీరోజు కుమారి పూజలు నిర్వహించడం జరుగుతోంది.ఈ కుమారిపూజలో రెండుసంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయసు ్స ఉన్న బాలికలను పూలు,పండ్లు,నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరుగుతోంది.కుమారిపూజ నవరాత్రి ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం.

**చంద్రఘంట అలంకారంలో అమ్మవారు:** ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారంలో భాగంగా శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తిని చంద్రఘంట స్వరూపంలో అలంకరింపజేయడం జరిగింది.నవదుర్గలలో మూడవ రూపమైన ఈ దేవి దశ భుజాలను కలిగి ఉండి ప్రశాంతమైన వదనంతో స్వాత్విక స్వరూపిణిగా ఉంటుంది.ఈ దేవి శాంతస్వరూపిణి అయినప్పటికి యుద్దోన్ముఖురాలై



2లో

## బహిర్భూమికి వెళ్లి.. ఇద్దరు బాలురు మృతి..!

**నందవరం, అక్టోబర్ 5, ప్రభాతవార్తః**

విధి ఇద్దరు బాలురును మింగింది. బహిర్భూమికి వెళ్లిన వేరు వేరు కుటుంబాలకు చెందిన ఇద్దరు బాలుర్లను కబలించింది. శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో విషాదం నింపింది. వివరాల మేరకు మాచాపురం గ్రామానికి చెందిన జుట్ల భీమేష్ కుమార్ హనుమేష్ (6), భైరి నడిపి రంగస్వామి కుమారుడు ఉదయ్ కిరణ్ (11) అదే గ్రామంలో చదువుకునే వారు పాఠశాలలకు దసరా సెలవుల కారణంగా వీరిద్దరు బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు వర్షపునీరు గుంతలో పడ్డారు. ఇద్దరికి ఈతరాకపోవడం, అటువైపు ఇతరులు ఏవ్వరు లేకపోవడంతో ఇద్దరు నీటిలో మునిగిపోయారు. కాసేపటికి అటుగా వెళ్లినవారు నీటిగుంటలో తేలియాడుతున్న వారిని గమనించి స్థానికులకు సమాచారం అందించారు. స్థానికులు అక్కడికి చేరుకొని వారిని బయటకు తీసుకువచ్చారు. పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అప్పటికే చనిపోయినట్టుగా నిర్థారించారు. పిల్లలు ఇద్దరు మరణించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. విషయం తెలుసుకున్న నందవరం ఎస్ఐ శ్రీనివాసులు, గ్రామ రెవిన్యూ అధికారి చిన్న కొండన్న సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## దేవరగట్టు సంబరం.. ఓ సమరమే..!

రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్దిగాంచి కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలం దేవరగట్టు బన్ని ఉత్సవాలకు ఓ ప్రత్యేకత ఉంది. దేశంలో ఎక్కడ లేనివిధంగా ప్రతిఏటా దేవరగట్టు ఉత్సవాలు దసరా (విజయదశమి) రోజున అత్యంత వైభవంగా జరుపుకుంటారు. పూర్వం పురాణకథ ఆధారంగా అప్పటి నుండి ఇప్పటిదాక అనవాయితీగా దేవరగట్టు ఉత్సవాలను పండుగలా నిర్వహిస్తారు. ఈ వేడుకలను తిలకించడానికి ప్రతిఏట లక్షమందికి పైగా భక్తులు ఆంధ్ర, కర్నాటక, మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాల నుండి తరలివస్తారు. బన్ని ఉత్సవం రోజు అర్ధరాత్రి దేవరగట్టు కొండపై నుండి మాలమల్లేశ్వరస్వామి ఉత్సవ కార్యక్రమం ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతోంది. ఉత్సవం పురస్కరించుకుని చుట్టూముట్టు గ్రామాల ప్రజలు రింగుల కర్రలతో దివిటీలు చేతబట్టి కొండపైకి కాగడాలతో ప్రజలు తండోపతండాలు కదిలివస్తున్న తీరు అశేష ప్రేక్షక జనాలను మంత్రముగ్దులను చేస్తుంది..

: శ్రీ మాలమల్లేశ్వరస్వామిల వేడుక ఓ చరిత్ర

: నేటి నుండి కంకణాధారణతో ప్రారంభం

కానున్న.. బన్ని ఉత్సవాలు





**ఆలూరు, ప్రభాతవార్త :**

**చరిత్రను అవలోకిద్దాం:** పూర్వం లోకకళ్యాణం కోసం వర్షాలు, పంటలు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని రుషులు,మహర్షులు నెరనికి తాండ, కొత్తకొట గ్రామాల సమీపంలోని 800అడుగుల పైబాగాన ఉన్న దేవరగట్టు కొండపై యజ్ఞయాగాలు నిర్వహించేవారు. మహాయజ్ఞంగా దేవతమూర్తుల ఆశీస్సులకై నిర్వహిస్తున్న ఈ యజా ్ఞనాన్ని భగ్నం చేయాలనే దురాలోచనతో మణి, మల్లాసురుడు అనే ఇద్దరు రాక్షసులు రుషులు, మహర్షులపై దాడిచేసి చిత్రహింసలకు గురిచేస్తూ నరకయాతన పెట్టేవారు. రాక్షసులను ఎదురించలేక యజా ్ఞదాలు నిర్వహిస్తున్న రుషులు, మహర్షులు బ్రహ్మలోకానికి వెళ్లి బ్రహ్మను శరణుశరణు దేవాంటూ రాక్షసుల బారి నుండి రక్షించమని వేడుకొంటారు. బ్రహ్మ వారితో మాట్లాడుతూ మణి, మల్లాసురుల నుండి మిమ్మల్ని రక్షించాలంటే నావల్ల కాదు విష్ణుమూర్తి మిమ్మల్ని రక్షిస్తాడంటూ రుషులకు, మహర్షులకు బ్రహ్మ సూచిస్తాడు. దీంతో మహామునులు వైకుంఠం వెళ్లి విష్ణుమూర్తిని వేడుకుంటారు. రాక్షసుల బారి నుండి తమను ఇటు ప్రజలను రక్షించాలని విష్ణుమూర్తిని వేడుకుంటారు. విష్ణుమూర్తి వారితో మాట్లాడుతూ మణి,మల్లాసురులు శివుడి భక్తులు కాబట్టి వారిని నేనేం చేయలేను. మీకు రాక్షసుల బారి నుండి కాపాడాలంటే ఒక్క పరమేశ్వరుడు మాత్రమే మిమ్మల్ని రక్షించగలడని వారికి తెలియజేస్తారు. ఏం చేయలేక చివరకు కైలాసానికి రుషులు,మహర్షులు పయన మవుతారు. కైలాసం చేరిన వెంటనే లోకకళ్యాణం కోసం యజ్ఞాలు చేసు ్తంటే మణి,మల్లాసురులు అనే రాక్షసులు విద్వంసం సృష్టించి భయాందోళనలకు గురిచేస్తున్నారని పరమేశ్వరుని వద్ద మొరపెట్టుకుంటారు.



• వివరాలు 2లో

## దేవరగట్టు బన్ని ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకొండి..

- 12వ తేదిన జరిగే బన్ని ఉత్సవాలకు విద్యుత్ సౌకర్యం అంతరాయం కలుగకుండ చూడాలి
- జిల్లా ఎస్పీ బిందు మాధవ్,జాయింట్ కలెక్టర్ నవ్య



**ఆలూరు, అక్టోబరు 5, ప్రభాతవార్త**

రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్దిగాంచిన కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలం దేవరగట్టు కొండల్లో వెలసిన శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ బిందు మాధవ్,జాయింట్ కలెక్టర్ నవ్యలు అన్నారు. శనివారం దేవరగట్టులో ఎత్తైన గిరిపైన వెలసిన శ్రీ మాలమల్లేశ్వర స్వాములను ఎస్పీ బిందుమాధవ్,సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,డిఎస్పీ వెంకటరామయ్య,ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్‌లు దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బన్ని ఉత్సవాలు జరిగే ప్రాంతాలను పరిశీలించారు. ఈ సమావేశంలో ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలను 24గ్రామాల భక్తులు కలిసికట్టుగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల భక్తులు ఈ ఉత్సవాలను ఎంతో నిష్టతో జరుపుకుంటారన్నారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ,విద్యుత్ సౌకర్యం అంతరాయం కలుగకుండ,ఎక్సైజ్ వారు చెక్‌పోస్టులో మద్యంపై ప్రత్యేక దృష్టి సారించి మద్యం సరఫరా కాకుండ చూడాలని పోలీస్,ఎక్సైజ్ అధికారులకు ఆదేశించారు. అలాగే బన్ని ఉత్సవాల కోసం 100కుపైగా సిసి కెమెరాలతో, 5డ్రోన్ కెమెరాలతో దేవరగట్టులో గట్టి నిఘా చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నవ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ది గాంచిన దేవరగట్టు బన్ని ఉత్సవాలను సాంప్రదాయం పేరుతో కొట్టుకోకుండ ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ బన్ని ఉత్సవాలకు వచ్చే భక్తాదులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ అన్ని ఏర్పాట్లు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిఎస్పీ ఉషాశ్రీ,సిఐ శ్రీనివాసనాయక్, హొళగుంద ఎస్ఐ బాలనరసింహులు,తహశీల్దార్ ప్రసాద్‌రాజు, ఆలూరు టిడిపి మండల కన్వీనర్ అశోక్ యాదవ్, రాము యాదవ్, నెరణికి మల్లిగౌడ్ ,కమిటీ నిర్వాహకులు మల్లన్నగౌడ్, తిమ్మప్ప, మల్లికార్జున, డెక్క నాయక్, రామలింగన్నగౌడ్, గాదిగౌడ్, తెదేపా నాయకులు పెద్దహ్యాట సోమశేఖర్ గౌడ్,కట్టె వీరేష్, నెరణికి, నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల ప్రజలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## పాములపాడు మండలంలో.. కుండపోత వర్షం..!

- మొక్కజొన్న రైతుకు అపార నష్టం
- ఉప్పొంగిన వాగులు, వంకలు
- 4 సె.మీ.వర్షపాతం నమోదు
- తడిచిన ధాన్యాన్ని కొనాలని రైతుల డిమాండ్





**పాములపాడు, అక్టోబర్ 5, ప్రభాతవార్తః**

పాములపాడు మండలంలో శనివారం తెల్లవారుజామున కుండపోత వర్షం కురిసింది. మండలంలో భారీవర్షం కురియడంతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించాయి. 4 సె.మీ. వర్షపాతం నమోదు అయింది. అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షానికి మొక్కజొన్న రైతాంగానికి అపారనష్టం వాటిల్లిందింది. మండలంలోని వేంపెంట, భానకచర్ల, భానుముక్కల, పాములపాడు, తంబాలపల్లి, ఎర్రగూడురు, లింగాల, మిట్టకందాల, రుద్రవరం తదితర గ్రామాల్లో అరుబయట మొక్కజొన్న ధాన్యాన్ని అరబోయగా భారీవర్షానికి తడిసి ముద్దయింది. అంతేకాకుండా వర్షానికి మొక్కజొన్న ధాన్యం నీటిలో కొట్టుకుపోవడంతో రైతాంగం ఏమిచేయాలో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. వేంపెంటలో గ్రామంలో ఖరీఫ్ సీజన్‌లో పండించిన మొక్కజొన్న ధాన్యాన్ని గుంతకందాల సమీపంలో అడవిలో ఆరబోయగా వర్షానికి ధాన్యం అంతా తడిసి ముద్ద అయింది. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలుచేయాలని రైతులు ఏసురత్నం, ఈశ్వరయ్య, కాంతారెడ్డి, సుధాకర్, వెంకటేశ్వర్లు తదితరులు కోరుతున్నారు. గ్రామానికి చెందిన బాబు మొక్కజొన్న ధాన్యం నీటి ప్రవాహంలో కొట్టుకుపోవడంతో కన్నీటి పర్యంతం అయ్యారు. తడిచిన ధాన్యాన్ని చూపుతూ రైతున్నలు అవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా వేంపెంట గ్రామం నుంచి వెలుగోడుకు వెళ్లె ఎదురుగుమ్మ వాగు ఉప్పొంగి ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మహిళలు, కూలీలు ఇక్కట్లు పడ్డారు. భానుముక్కల ఈదలవాగు, చెలిమిల్ల శుద్దవాగు, ఇస్కాల భవనాశి, జూటూరులో ఊటవాగులు పొంగిపోర్లాయి. పోగాకు పంటలోకి వర్షపునీరు చేరి పంటనష్టం వాటిల్లిందని రైతన్నలు వాపోయారు. ప్రతి ఏటా ప్రకృతి వైపరీత్యాల వల్ల ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన మొక్కజొన్న పంట చేతికి వచ్చాక నష్టపోవాల్సిన దుస్థితి దాపురించిందని సన్నా, చిన్నకారు రైతులు వాపోతున్నారు. మండలంలో దాదాపు 2 వేల హెక్టార్లకు పైగా మొక్కజొన్న రైతు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏది ఏమైనా తడిచిన మొక్కజొన్న ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి అన్నదాతలను అదుకోవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## వైసిపి నిర్లక్ష్యం పాలన వల్ల సమస్యలు కుప్పలు తెప్పలు

**నంద్యాల, అక్టోబరు 5,ప్రభాతవార్తప్రతినిధి**

వైసిపి పాలనలో ప్రజలను నిర్లక్ష్యం చేసి వారిసమస్యలను గాలికి వదిలి వేయడము ప్రస్తుతము సమస్యలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. శనివారము అయన నంద్యాల పట్టణంలోని నడిగడ్డలో గ్రీవెన్సు కార్యక్రమము నిర్వహించారు. ఈకార్యక్రమానికి జనం ఇబ్బడిముబ్బడి తరలివచ్చారు. ఎవరి చేతిలో చూసిన అర్జిలు కనిపించడముతో తెలుగు దేశం నాయకులు అవాక్కు అయ్యారు. అయితే తెలుగు దేశం ప్రభుత్వం అదికారములోకి వచ్చిన వెంటనరే అమరావతితో పాటు అయా నియోజక వర్గాల్లో శాసన సభ్యులు కూడా గ్రీవెన్సు నిర్వహించి ప్రజల సమస్యలను రేరుగా వింటు వాటి పరిస్కార దిశగా చూస్తున్నారు.అందులో బాగంగా మంత్రి ఎంత బిజీ బిజీగా ఉన్న కూడా సమయంల దొరికినప్పుడలాల ప్రజలను కలుసుకుంటు వారి సమస్యల సాదన శ్రమిస్తున్నారు. అలాగే ప్రతి వారం ఏదో ఒక వార్డులో గ్రీవెన్సు ఏర్పాటు చేస్తున్నారు. అందులో బాగంగా శనివారము నంద్యాల పట్టణంలోని నడిగడ్డలో గ్రీవెన్సు నిర్వహించారు.అలాగే సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన వారి సమస్యను పరిస్కరించడముతో పాటు వారికి అక్కడే బోజన సదుపాయం కల్పిస్తు వారితోమమేకము అవుతున్నారు. ఈసందర్బము ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వహించి ప్రజలను గాలికి వదలి వేయడముతో సమస్యలు చాలా ఉన్నాయనపి చెప్పారు.దీనితో ప్రజలు నాని ఇబ్బందులు పడ్డారని చెప్పారు. అలాగే గతంలో పాలకులు పట్టించుకోక పోవడముతో దళారులను నమ్మి జనము మోస పోయారని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాప్రతినదిలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిసా ్కరం చేస్తున్నారని చెప్పారు. సంక్షేమ రాజ్యం నిర్మిస్తున్నామన్నారు. నంద్యాలలో తానే స్వయంగా ప్రతి నెల నంద్యాల పట్టణంలో నంద్యాల గోస్పాడు మండల ంలోప్రజల ను నేరుగా కలిసి గ్రీవున్సు ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలను నేరుగా విని అక్కడిక్కడే పరిసా ్కరిస్తానిన తెలిపారు. ఈ సందరక్బముగా వివిద సమస్యమలకు సంబందించి వినతులను స్వీకరించి వాటిన తానే పరిస్కరించాని అదికారులను అదేశించారు.అనంతరము ప్రజలు తమ సమస్యలను చెపుకోవడానికి వస్తే సమస్యలను విని అక్కడిక్కడే పరిస్కరించి వాటిని మోములో సంతోషము చూపిస్తున్నామని చెప్పారు కార్యక్రమములో జిల్లా ప్రదాన కార్యదరి ్శ ఫిరోజ్, కైల్సిలరు పిచ్చుక నాగార్జున, కండే శ్యాంసుందర్‌లాల్ దూదేకుల జైనాబి, టిడిపి నాయకులు మానియర్ ఖలీల్‌భాఫ,ప్రభుత్వ మున్సుపల్ అదికారులు సచివాయల సిబ్బంది పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



## కడుపు కోత..!

**కె.నాగలాపురంలో విషాదం..**

- పురుగుల మందు తాగిన ఇద్దరు చిన్నారులు
- ఒకరు మృతి మరోకరి పరిస్థితి విషమం
- పార్లపల్లిలో ఈతకు వెళ్లి బాలుడు మృతి

"దసరా సెలవులు వచ్చాయి.. తమ పిల్లలు ఎక్కడి వెళ్తున్నారనే విషయంలో తల్లిదండ్రులు దృష్టిని కేంద్రీకరించకపోవడంతో తల్లిదండ్రులకు కడుపు కోత తప్పడం లేదు. ఎక్కడో ఒక చోట ఆడుకుంటున్నారని భావిస్తుండటంతో తగిన మూల్యం చెల్లించాల్సివస్తోంది. కంటికి రెప్పలా కాపాడుకోవల్సిన తమ పిల్లలను చెరువులు, బావులు, కాలువల వద్దకు వెళ్లి అందులో లోతు తెలియక, ఈత రాక నీట మునిగి మృత్యువాత పడుతున్నారు.



**ఎమ్మిగనూరు క్రైం, అక్టోబర్ 05 ప్రభాతవార్త:**

ప్రతి ఏటా సెలవు రోజుల్లో పిల్లలు చెరువులు, కాలువల్లో మునిగి చనిపోతున్నా కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు. అలాంటి సంఘటన ఎమ్మిగనూరు మండల పరిధిలో పార్లపల్లి గ్రామంలో సంపత్ కుమార్ (12) అనే బాలుడు తోటి పిల్లలతో కలసి ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందగా, కె.నాగలాపురం గ్రామంలో పోలం కోసం తీసుకువచ్చిన పురుగు మందును ఇద్దరు చిన్నారులు సేవించి ఒకరు మృతి చెందగా మరోకరి పరిస్థితి విషమంగా చోటు చేసుకుంది. ఇలా తల్లిదండ్రులకు ప్రతి ఏటా ఎక్కడో ఒక చోట కడుపు కోత తప్పడం లేదు. ఎమ్మిగనూరు మండల పరిధిలోని కె.నాగలాపురం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. ఇద్దరు చిన్నారులు పురుగులు మందు తాగి ఒకరు మృతి చెంది మరోకరి పరిస్థితి విషమంగా మారిన సంఘటన శనివారం కె.నాగలాపురంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్లితే.. కె.నాగలాపురం గ్రామానికి చెందిన మహేష్ ,అనసూయ దంపతుల కుమారుడు హరికృష్ణ (5), జయలక్ష్మి, ఖాశీం దంపతుల కుమారుడు మహి (4) లు దసరా సెలవులు కావడంతో ఇంటి దగ్గరే ఆటలు ఆడుకుంటూ పంట పోలాని కోసం తెచ్చిన పురుగు మందు డబ్బాలను ఇద్దరు చిన్నారులు జూస్ డబ్బా అనుకున్నారో ..? ఏమో పురుగు మందు డబ్బా మూత తీసుకొని ఇద్దరు చిన్నారులు సేవించారు. దీంతో కొద్ది సేపటికి స్పృహ కోల్పోయారు. కుటుంబ సభ్యులు గమనించి ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు పరీక్షించగా మహేష్ అనే బాలుబు మృతి చెందినట్టు, మరో బాలుడు..

• వివరాలు 2లో

## చెంచుల అభివృద్ధి.. కూటమి ప్రభుత్వ లక్ష్యం

- చెంచులు తమ పిల్లలను బాగ చదివించుకోవాలి : జిల్లా కలెక్టరు, ఎమ్మెల్యే బుడ్డా

**వెలుగోడు, అక్టోబర్ 5, ప్రభాతవార్తః**

చెంచుల, గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం వెలుగోడు పట్టణ జగనన్న కాలనీ సమీపంలో 2 కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మించనున్న పిఎం జనం పర్టికులర్లీ వేనరబుల్ ట్రైబల్స్ గర్ల్స్ హాస్టల్ భవన నిర్మాణం కోసం కలెక్టరు రాజకుమారితో కలిసి ఎమ్మెల్యే బుడ్డా భూమిపూజ శిలాపలక అవిష్కరణ నిర్వహించారు. ఈసందర్బంగా కలెక్టరు రాజకుమారి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గిరిజనుల కోసం 48 ఆశ్రమ పాఠశాలలున్నాయని ఆ పాఠశాలల్లో ఉన్న వారందరికి నాణ్యమైన విద్యతో పాటు మంచి పౌష్టికాహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. చెంచులు అందరు చదువుకోవాలన్నదే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల లక్ష్యమన్నారు. ఈవసతి గృహంలో వంద బెడ్లు ఉంటాయన్నారు. ఈహాస్టల్ భవన నిర్మాణం ఆరు నెలల్లో పూర్తిచేసి వచ్చే విద్యాసంవత ్సరంలో ప్రారంబిస్తామన్నారు. ఈ హాస్టల్‌లో గిరిజన బాలికలు ఏ పాఠశాలలో విద్యను అభ్యసించినా ఈవసతి గృహంలో వసతి పొందవచ్చన్నారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తమ తండ్రి బుడ్డా వెంగళ్‌రెడ్డి కాలం నుండి కూడ చెంచుల అభివృద్ధి కోసం పాటుపడుతూ వచ్చామన్నారు. అయితే వైసీపీ పాలనలో ఏ ఒక్కరికి కూగ గృహం నిర్మించలేదన్నారు. ఇంకా ఏవరైనా అర్హులు ఉంటే వారికి కూడ రెండు సెంట్ల స్థలాన్ని కేటాయిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామిలను నేరవేరుస్తు రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజల్లో దూసుకెళ్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి, జిల్లా సమన్వయ అధికారి రఘురామిరెడ్డి, ఆర్డీఓ దాస్, తహశీల్దార్ శ్రీనివాసులు, విద్యాధికారి బ్రహ్మం నాయక్, టిడిపి నాయకులు అన్నారపు శశిరెడ్డి, బన్నూరు రామలింగారెడ్డి, అమీర్ హంజా, ఖలిలుల్లా ఖాన్, డా.జాకీర్, ఉశేన్, మోమిన్, రసూల్, రామానాయుడు, సయ్యద్ బాష, సంజీవరాయ ప్రసాద్ టిడిపి మహిళా నాయకురాలు కొమ్మి ఉశేనమ్మ, కార్యకర్తలు గిరిజనులు పాల్గొన్నారు.




## విత్తనాభివృద్దిసంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన దర్మారం

**డోన్, అక్టోబరు 5, ప్రభాతవార్త**




రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి) ఛైర్మన్‌గా దర్మారం సుబ్బారెడ్డి శనివారం బాధ్యతలను చేపట్టారు. విజయవాడకు సమీపంలోని ప్రసాదంపాడులోని ఎపి సీడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ కేంద్ర కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన అదేరోజు బాధ్యతలను చేపట్టారు. ఛైర్మన్ చాంబర్‌లో వేదమంత్రోచ్చరణలమధ్య సతీసమేతంగా కుటుంబ సభ్యులందరితో కలసి పూజలు నిర్వహించిన అరంతరం పండితులు సూచించిన ముహూర్త సమయం మేరకు ఆయన ఛైర్మన్‌గా బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు, అభిమానులు ఆయనను సత్కరిస్తూ అభినందించారు.

# కొట్టాల చెరువు గ్రామ పరిసరాల్లో చిరుత పులి హల్చల్

: కొందరు ఆకతాయిలతో పెద్దపులి గా చిత్రీకరణ
: అడవిలో తిరిగే స్వేచ్ఛ వన్యప్రాణులకు లేదా
: తప్పుదోవ పట్టిస్తున్న ఆకతాయిలపై చర్యలు తీసుకుంటాం : అటవీ శాఖ

**ఆత్మకూరు, 05 అక్టోబర్ ప్రభాత వార్త :**



ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలో కొట్టాల చెరువు గ్రామ పరిసరాల్లో చిరుతపులి హల్చల్ చేసిన పుకార్లు షికార్లు చేశాయి. శనివారం మండల పరిధిలోని కొట్టాల చెరువు - శివభష్యం సాగర్ ప్రాజెక్టు మార్గ మధ్యలో చిరుతను స్థానిక గిరిజనులు గుర్తించారు. కానీ అది పెద్ద పులి అని కొందరు ఆకతాయిలు పాత వీడియోలను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చెయ్యడం పట్ల ఆత్మకూరు అటవీ శాఖ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అడవిలో తీగిగే పులిని గ్రామ సరిసరల్లోకి వచ్చిందని తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై నిఘా ఉంచామని వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామన్నారు. అటవీ శాఖ అధికారుల అనుమతి లేకుండా అటవీ ప్రాంతంలోకి ప్రవేశించిన ఆకతాయిల వివరాలను ట్రాప్ కెమెరాల ద్వారా సేకరిస్తున్న సమాచారం. ఈ తప్పుడు ప్రచారం వల్ల గ్రామ ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అడవిలో తిరిగే స్వేచ్ఛ పులులకు ఉందని.. వాటిని వీడియోలు తీసి అనవసరంగా సామాజిక మాధ్యమాల్లో హల్చల్ అంటూ వైరల్ చేస్తే వన్యప్రాణి హక్కుల చట్టం 1972 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు అటవీ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. అధికారుల అనుమతి లేకుండా పర్యాటకులు, గ్రామస్తులు, రైతులు శివ భాష్యం ప్రాజెక్టు సందర్శనకు వెళ్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# ఆలూరుకు జ్వరం వచ్చింది

- డ్రైనేజీలు మరియు పారిశుద్ధ్యం లోపించి కుళాయిలకు కలుషిత నీరు సరఫరా
- టైఫాయిడ్ మలేరియా లక్షణాలతో ఆసుపత్రిలో చేరిక

**ఆలూరు రూరల్, అక్టోబర్5, ప్రభాతవార్త:** విపరీతమైన జ్వరం, ఒళ్లంతా నొప్పులు, దగ్గు, జలుబు లక్షణాలతో ఇంటికి ఇద్దరు, ముగ్గురు చొప్పున ఆలూరులో జనం మంచం పడుతున్నారు. ఈనెల వ్యవధిలోనే జ్వరపీడితులు పెరుగుతున్నారు. ఇప్పటి వరకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదు. ఆలూరు మండలంలోని వివిధ గ్రామాల నుండి ఈ నెల రోజుల్లో దాదాపుగా 200 మంది ఓపీకి వస్తున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. పేద రోగులు కొంత మంది ఇన్‌పేషెంట్లుగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మరికొందరు ప్రైవేట్ క్లినిక్‌లను ఆశ్రయిస్తున్నారు. ప్రతి ఇంట్లోని వారంతా జ్వరాలతో మంచం పడుతున్నారు. దీంతో ఆర్ఎంపీ డాక్టర్లు, మెడికల్ షాప్‌లు బిజీ అయిపోయాయి. దీన్ని అదునుగా చేసుకుని ఒక్కొక్క పేషెంట్ నుంచి వందలాది రూపాయలను దండుకుంటున్నారు. ఆలూరు మండలంలో ప్రజలు జ్వరాల బారినపడినా జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు పట్టిపట్టన్నట్లు వ్యవహరిస్తున్నారు.

# వేలంపాటదారులకు నోటీసులు జారీ

- సర్పంచ్ చలవాది రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్

**హొళగుంద, అక్టోబర్5, ప్రభాతవార్త:** గత మూడు, నాలుగు సంవత్సరాలుగా వేలంపాట పాడి పంచాయతీకి పాత బకాయిలు కట్టలేనివారికి శనివారం సర్పంచ్ చలవాది రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ నోటీసులు జారీ చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్, బస్టాండ్, సుజలస్రవంతిలో బాకీ ఉన్నవారికి నోటీసులు జారీచేశామన్నారు. ఆ డబ్బులతో పంచాయతీ అభివృద్ధి చేస్తామని వారు తెలిపారు. ముఖ్యంగా తాగునీరు, శానిటేషన్, పైప్‌ల లీకేజీ, దోమల ఫాగింగ్ చేస్తామన్నారు. అలాగే గ్రామస్తులు వర్షాకాలంలో తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వేలంపాటదారులు బాకీలు చెల్లించనియెడల వారి ఆస్తులను జప్తు చేస్తామన్నారు. కావునా వేలంపాటదారులు బకాయిలు వెంటనే చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పాడాలని వారు పేర్కొన్నారు.

# బన్నీ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోండి

- ఎస్ఐ బాలనరసింహులు

**హొళగుంద, అక్టోబర్5, ప్రభాతవార్త:** దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వరస్వామి బన్నీ ఉత్సవాలు శాంతియుతంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని హొళగుంద ఎస్ఐ బాలనరసింహులు అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని సులువాయి గ్రామంలో ప్రజలతో కలిసి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో ఎస్ఐ మాట్లాడుతూ ఇనుప రింగులు కలిగిన కర్రలను దేవరగట్టుకు ఉత్సవాలకు తీసుకువెళ్లకూడదన్నారు. ఉత్సవాల్లో పాల్గొనే భక్తుడు తమ తల్లిదండ్రులు, భార్య పిల్లలను తమ ఆధారపడ్డ వారిని దృష్టిలో ఉంచుకుని బనీ న్ని ఉత్సవాల్లో పాల్గొని తిరిగి ఇంటికి చేరుకోవాలని సూచించారు. బన్నీ ఉత్సవాల్లో దాదాపుగా వందకు పైగా సీసీ కెమెరాలు, ఐదు డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం జరుగుతుందని నిబంధనలు అతిక్రమించిన వారి పై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# పార్టీ కోసం కష్టపడ్డ వారిని గుర్తించాలి

- తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి సురేంద్ర నాయుడు

**ఆలూరు రూరల్, అక్టోబర్5, ప్రభాతవార్త:** పార్టీ కోసం కష్టపడ్డ వారిని గుర్తించాలని అలాగే వెనుకబడిన ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గంలోని యువతకు ఉపాధి కల్పించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి సురేంద్ర నాయుడు శనివారం కలిసి కోరారు. పరిశ్రమలు ఏర్పాటుచేసి ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. అధికారం లేనప్పుడు పార్టీ కోసం ఎంతో మంది యువకులు కష్టపడ్డారని, ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని, పార్టీ జెండా మోసిన యువకులకు ,పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు యువకులు పోరాడి దాడులకు గురై అరెస్ట్‌లు అయి ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని వారిని ఇప్పుడు గుర్తించి పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

# అన్నపూర్ణాదేవిగా కొలనుభారతి అమ్మవారి దర్శనం

**కొత్తపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్తః**

నల్లమల అడవుల్లో వెలసిన కొలను భారతి క్షేత్రంలో నవరాత్రుల్లో భాగంగా మూడవ రోజు శనివారం కొలనుభారతిలో సరస్వతి అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా ఆలయ అర్చకులు అమ్మవారికి చారుగోషిని నది జలాలతో జలాభిషేకం, కుంకుమార్చన వంటి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని కాయ కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# చంద్రఘంట అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ చౌడేశ్వరిదేవి

**బనగానపల్లెరూరల్, అక్టోబర్5, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో మూడవ రోజైన శనివారం అమ్మవారిని ప్రాతఃకాలం నందు మేల్కొపుచేసి అభిషేకం, నిత్యార్చన వంటి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే యాగశాల నందు ఆలయ వేదపండితులు, అర్చకుల ఆధ్వర్యంలో ఆవాహిత దేవత పూజలు, చండీపారాయణం మరియు విశేష పూజలు నిర్వహించారు. ఈ మేరకు దేవిశరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఉత్సవమూర్తిని మూడవ రోజు చంద్రఘంట అలంకరణలో అందంగా అలంకరించారు. శ్రీ చౌడేశ్వరిదేవి చంద్రఘంట అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి మరియు ఆలయ అసిస్టెంట్ కమిషన్ జి.కామేశ్వరమ్మ, నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి, ఆలయ వేదపండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# సాంకేతికత శస్త్రచికిత్స అందించేందుకు భాగస్వామ్య ఒప్పందం

**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 5, ప్రభాతవార్తః** తాము ఏర్పాటు చేసి 25 కొత్త రోబోటిక్ సర్జరీ కార్యక్రమాలు తీసుకువచ్చేందుకు ఇన్టిట్యూటివ్‌తో అవగాహన ఒప్పందంపై సంతకం చేసినట్లు కిమ్స్ హాస్పిటల్ చైర్మన్ డైరెక్టరు డా.బి భాస్కర్‌రావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మా సామార్థ్యాలు విస్తరించేందుకు వినిమల్లి ఇన్వాసివ్ కేర్ ద్వారా రోగులకు ఫలితాలు మెరుగుపరచడానికి కిమ్స్ హాస్పిటల్స్ నిబద్ధతలో ఒక ముఖ్యమైన ఇన్టిట్యూటివ్‌తో ఈభాగస్వామ్యం సూచిస్తుందన్నారు. రోబోటిక్ సహాయ శస్త్రచికిత్సవంటి అధునాత సాంకేతిక అవకాశాలను విస్తృతం చేయడం రోగుల సంరక్షణను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే తమ అనుబంధ కళాశాలలు ఇన్టిట్యూట్లలోని వైద్య విద్యార్థులకు రోబోటిక్ సహాయ శస్త్రచికిత్స అందించాలని మేం ప్రణాళిక చేస్తున్నట్లు తెలిపారు. ఇన్టిట్యూటివ్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి గ్యారియస్ గుధార్ట్ మాట్లాడుతూ రోగి సంరక్షణను మెరుగుపరచడం రోగులకు అధిక నాణ్యత వినూత్నమైన మినిమల్లి ఇన్వాసివ్ కేర్‌కు అవకాశాలు విస్తరించడం వంటి లక్ష్యాలను సాధించడంలో కిమ్స్ హాస్పిటల్స్‌కు మద్దతు తెలపడం ద్వారా ఇన్టిట్యూటివ్ గౌరవంగా భావిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా 170 డా విన్సి సిస్టమ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. 850 ఉంటే ఎక్కువ మంది సర్జన్లు గైనకాలజి, యూరాలజి, జనరల్ సర్జరీ అకాలజీ వంటి ప్రత్యేకతలతో రోబోటిక్ సహాయ శస్త్రచికిత్సలో శిక్షణ పొందాలని గుర్తుచేశారు. సమిష్టిగా ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 14 మిలియన్లకు పైగా డా విన్సి ప్రక్రియలు నిర్వహించబడ్డాయని ఆయన స్పష్టం చేశారు.




# దేవరగట్టు సంబరం..ఓ సమరమే..!

**(మొదటి పేజీ తరువాయి ) :** దీనికి పరమేశ్వరుడు స్పందించి మిమ్మల్ని రాక్షసుల బారి నుండి కాపాడుతానని రక్షణ కల్పిస్తానని వారికి వరమిస్తాడు. అప్పుడు వినాయకుడు,శక్తి తదితర ఐదురూపాలు కలిసి కాళభైరవునిలా పరమశివుడు అవతారమెత్తుతాడు. తదనంతరం దేవరగట్టు కొండల్లో మణి,మల్లాసురులతో అతిభయంకరమైన ఘోరమైన యుద్ధం చేస్తాడు. కాళభైరవుడు మొదట మణి అనే రాక్షసుడితో యుద్ధం చేసి రాక్షసుడిని అంతచేస్తాడు. చనిపోయే సమయంలో చివరిసారిగా కాలభైరవున్ని మణి అనేరాక్షసుడు ఒక వరమివ్వాలని తన చివరి కోరికను తీర్చమని వేడుకుంటాడు. అప్పుడు పరమశివుడు నీవేం కోరుకుంటావో కోరుకో ఆ వరమిస్తానని మాట ఇస్తాడు. నాపేరు చిరస్థాయిగా ప్రతిఒక్కరికి చరిత్రలో గుర్తుండిపోయేలా ఉండాలని కాళబైదవుడిని మణి రాక్షసుడు వేడుకోగా కాళభైరవుడు వరమిస్తాడు. నీపేరులో ఉన్నముందు అక్షరం చరిత్రలో నిలిచిపోయే విదంగా ఎప్పుడు వినపడేలా ప్రతిఒక్కరికి గుర్తుండేలా 'మ'ణి అనే అక్షరం గుర్తుండేలా పేరుకు ముందుగా మాళవి మల్లేశ్వరిస్వామి అని ప్రతిఒక్కరు పిలువబడతావని వరమిస్తాడు. చివరకు రాక్షస మల్లాసురుడు కూడా యుద్ధంలో ఓడిపోయి ప్రాణాలు వదిలే చివరి సమయంలో కాళభైరవున్ని ఒక వరమివ్వాలని వేడుకుంటాడు. అప్పుడు మల్లాసురునితో కాళభైరవుడు నీవు ఏ వరంకావాలో కోరకోమంటాడు. అప్పుడు మల్లాసురుడు నాకు ప్రతిఏటా ఐదు మందిని బలివ్వాలని కోరుతాడు. దానికి సమ్మతించని కాళభైరవుడు నీకు చివరకు ప్రతిఏటా గొరవయ్య తొడబాగాన నుండి ఐదు పిడికెళ్లతో రక్తం ఇస్తారని వరమిస్తాడు. దీనికి సమ్మతించిని మల్లాసురుడు ఆనందిస్తూ ప్రాణాలు వదులుతాడు. పూర్వికులు,పెద్దలు పురాణకథ ఆదారంగా ఈ దేవరగట్టు ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుపుకుంటున్నారు. విజయానికి గుర్తుగా రుషులు,మహర్షులు,ప్రజలు కలిసి పార్వతి,పరమేశ్వరున్ని జైత్రయా త్రగా సింహాసనం కట్ట,రక్తపడి, సమీవృక్షము మీదుగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తారు. తదనంతరం పరమేశ్వరుడు రుషులకు,మహర్షులకు నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని నన్ను భక్తిశ్రద్దలతో కొలిచిన వారికి ఎల్లప్పుడూ కాపాడతానని వరమిస్తాడు. అలాగే దేవరగట్టు పైబాగాన కూర్మావతారం(తాంబేలు)లో మీకు దర్శనమిస్తానని పేర్కొంటారు. అప్పటి నుండి ఇప్పటిదాక ప్రతిఏటా దేవరగట్టు బన్ని ఉత్సవాలు అంగరంగ వైభవంగా భక్తులు,ప్రజలు జరుపుకుంటారు.

**బన్ని ఉత్సవం :** బన్ని ఉత్సవం అనగా మాళమల్లేశ్వరస్వామి జైత్రయాత్ర సందర్భంగా ఆరోజు రాత్రి 12గం॥ల సమయంలో నెరణికి గ్రామం పూజారి ఇంటి నుండి విగ్రహమూర్తులు మేళతాళాలతో నెరణికి, నెరణికితాండ,కొత్తపేట,ఎల్లార్తి గ్రామాల ప్రజలు అంతా కలిసికట్టుగా వచ్చి పాలబాష చేసి ఎవ్వరు ఘర్షణలు పడకుండా దేవరగట్టు ఉత్సవాలు ప్రారంభిస్తారు. దేవతామూర్తుల విగ్రహాల తీసుకొని వచ్చేటప్పుడు పూర్వకాలం కొండ,గుట్టలు,చెట్లు ఉండడంతో విషసర్పాలు,జంతువుల బారినుండి మనుషులను రక్షించుకొనుటకు కర్రలు,దివిటిలు భక్తులు వెంట తీసుకొని వస్తారు. అప్పుడు ఎవరైన పొరబాటున గాయాలైతే పసుపు(బండారు)రాస్తే గాయాలు మానుతాయని క్షేమంగా ఉంటారని నేటికి భక్తుల అపార నమ్మకం. అలాగే 800అడుగుల పైబాగాన ఉన్న దేవరగట్టు(కొండ) దసర(విజయదశమి) రోజున శ్రీ మాళమల్లేశ్వరస్వాముల బన్ని ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఈ నెల 7న రేపు(సోమవారం) కంకణా దారణతో ప్రారంభమవుతాయని దేవరగట్టు ఆలయ కమిటీ పెద్దలు మల్లన్న గౌడ్,తిమ్మయ్య, దక్యానాయక్‌లు తెలిపారు. 12న (శనివారం) విజయదశమి(బన్ని), మాంగళ్యధారణ, కళ్యాణోత్సవం, జైత్రయాత్ర,ముల్లబండ పాదాల తప్పు,రక్షపడి(రక్త తర్పణం చేయుట) మీదుగా శమీవృక్షం చేరుట-శమి పూజ,13న ఆదివారం ఉదయం నెరణికి గ్రామ ఆలయ పూజారిచే దైవవాణి(కార్ణికం),14న సోమవారం ఉదయం నెరణికి గ్రామ పురోహితులచే స్వామి వారికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం,బండారు అర్చన,రథసంస్కారం,రథాంగహోమం,సాయంకాలం 4గంటలకు రథోత్సవం జరుగును,15న మంగళవారం ఉదయం గొరవయ్య ఆటలు,ఇనుప గొలుసు తెంపుట,సాయంకాలం వసంతోత్సవం, సాయంత్రం 4గంటలకు కంకణ విసర్జన,16న మాలమల్లేశ్వర స్వాములు నెరణికి గ్రామం చేరడంతో బన్ని ఉత్సవాలు ముగుస్తాయి.

# చంద్రఘంట అలంకారంలో.. భ్రమరాంబాదేవి

**(మొదటి పేజీ తరువాయి ) :** ఉండటం విశేషం.ఈ అమ్మవారి మస్తకంపై అర్ధచంద్రుడు అలరాడుతున్న కారణంగా ఈదేవిని చంద్రఘంటాదేవిగా పిలుస్తారు.ఈ దేవిని పూజించడం వల్ల భక్తుల కష్టాలన్నీ తీరుతాయని శాస్త్రాలు చెప్పబడుతోంది.ఇంకా ఈ దేవి ఆరాధన వల్ల సౌమ్యం,వినమ్రత కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి.

**రావణ వాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు:** ఈ ఉత్సవాలలో శ్రీస్వామి అమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా శనివారంనాడు రావణ వాహనసేవ జరిపించ బడింది.ఈ వాహనసేవలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరిపంజేసి,రావణ వాహనంపై వేంచేపు చేయించి పూజాదికాలు చేయబడ్డాయి.అనంతరం ఆలయ గంగధర మండపం నుండి గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది.శ్రీస్వామిఅమ్మవార్ల గ్రామోత్సవంలో పలు జానపద కళారూపాల ప్రదర్శనలు ఏర్పాటు చేయబడ్డాయి.ఇందులో భాగంగా నాధస్వరం,కేరళ చండీ మేళం,కొమ్ముకోయ నృత్యం, ధయ్యం,(సంప్రదాయ నృత్యం)విళక్కు(సంప్రదాయ నృత్యం)స్వాగత నృత్యం, (సంప్రదా యనృత్యం), కోలాటం,రాజభటుల వేషాలు,జానపద పగటి వేషాల ప్రదర్శన,అశ్వ ప్రదర్శన, ధమురుకం,చిడతలు, శంఖం,అమ్మవారి వేషం,తప్పెట చిందు,డోలు విన్యాసం,వీరభద్ర డోలుకుణిత కన్నడ జాపద కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాదికారి దంతులూరి పెద్దిరాజు దంపతులు,అధికారులు,అర్చకస్వాములు,వేదపండింతులు,భక్తులు,అయా రకాల కళా బృందాలు,పెద్ద సంఖ్యాలో పాల్గొన్నారు.

# కడుపు కోత..!

**(మొదటి పేజీ తరువాయి ) :** హరికృష్ణ పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఇద్దరు చిన్నారులకు ఇలా జరగడంతో కె.నాగలాపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మహేష్ తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

**- పార్లపల్లిలో ఈతకు వెళ్లి బాలుడు మృతి**

ఎమ్మిగనూరు మండల పరిధిలోని పార్లపల్లి గ్రామంలో సంపత్ కుమార్ (12) అనే బాలుడు తోటి పిల్లలతో కలసి ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మాణిక్యం, శాంతకుమారి దంపతులకు ముగ్గురు కుమారులు సంతానం. మూడువ కుమారుడైన సంపత్ కుమార్ 7వ తరగతి చదువుతున్నాడు. తండ్రి స్వంత గ్రామం సంత నాగలాపురం తల్లి స్వంత గ్రామం పార్లపల్లి. పార్లపల్లి గ్రామంలో కతకాలపు పండుగ కోసం తల్లి పిల్లలతో కలసి పుట్టింటికి గ్రామానికి వచ్చారు. దీంతో సంపత్ కుమార్ తోటి బాలులతో కలసి ఈతకు వెళ్లి తిరిగి ఇంచి శవమై రావడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# మదర్‌మోడల్ స్కూల్‌లో టీచర్స్ మోటివేషన్ క్లాసులు

**అవుకు, అక్టోబర్ 5, ప్రభాతవార్తః** అవుకు పట్టణం నందు ఉన్న మదర్‌మోడల్ ఇంగ్లీషు మీడియంలో స్కూల్‌లో గత రెండు రోజుల నుండి టీచర్స్ మోటివేషనల్ క్లాసులను నిర్వహిస్తున్నట్లు స్కూల్ కరస్పాండెంట్ ముచ్చలపూడి శ్రీనివాసులు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయునిలకు టీచర్ ఓరియేంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. తరగతి గదిలో విద్యార్థికి చదువు పట్ల అసక్తి మరియు మనోవికాసాభివృద్ధి పెంచడం ఆటల ద్వారా గ్రూప్ డిస్కర్షన్ ద్వారా యాక్టివిటిస్ ద్వారా వారి ఆలోచనలో భాగస్వామ్యమై విద్యార్థి అభివృద్ధికి కృషిచేయాలని పాఠశాల టీచర్లకు నేషనల్ ఎక్స్‌లెంట్ అవార్డు 2020 డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణ అవార్డు గ్రహీత అయిన షణ్ముఖనందన్, రామమూర్తి మోటివేషనల్ క్లాసులను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం ఈకార్యక్రమంలో స్కూల్ డైరెక్టరు రామసుబ్బమ్మ, ప్రిన్సిపాల్ సాయి కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్, ఉపాధ్యాయులు మద్దిలేటి, విజయ్, కొండన్న, ఓబులేసు, గోవర్ధన్, ఉపాధ్యాయునిలు సరళ, సుగుణ, అంబ్రేశ్వరీ, ఉషారాణి, జ్యోతి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రిదేవి అలంకారంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి

- భువనగాయత్రి అమ్మవారు,శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకారంలో దర్శనం..

**వెల్దుర్తి, అక్టోబర్5, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో శనివారం అమ్మవారు శ్రీ గాయత్రిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. టి.క్రిష్ణమోహన్ అర్చన సేవాభక్తులుగా అమ్మవారికి వై.విశ్వనాథశర్మ అర్చకత్వమున కుంకుమార్చన,అబిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. టి.క్రిష్ణమోహన్,చిన్ని సుధాకర్,సముద్రాల నరేంద్రలు భక్తులకు విందును ఏర్పాటుచేశారు.అదేవిధంగా కర్నూలురోడ్‌లో జాతీయరహదారి ప్రక్కన వెల్దుర్తి సమీపంలోని భువనగాయత్రిదేవి ఆలయంలో,పట్టణంలోని పశులోని దేవాలయంలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.భువనగాయత్రి దేవాలయంలో అర్చకులు బాలక్రిష్ణస్వామి, రాజరాజేశ్వరి ఆలయంలో అర్చకులు జంధ్యాల ప్రతాప్‌స్వామిచే అమ్మవార్లకు నవరాత్రి పూజలు చేశారు.పారిశ్రామికవేత్త తిరివీధి సాయిప్రసాద్ రాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు,తిరివీధి రాంప్రసాద్, వంశీధర్,తిరివీధి నారాయణ శెట్టి,తిరివీధి వెంకటరమేష్,సముద్రాల వెంకటేశ్వర్లు,అత్తులూరి సుబ్రహ్మణ్యం,అత్తులూరి సుధాకర్,టి.వి.కిషోర్,సముద్రాల సురేష్‌బాబు, తిరివీధి వెంకట సుధీంద్ర,ఎ.క్రిష్ణకిరణ్(ఏపి ఆర్యవైశ్య మహసభయువజనసంఘం జనరల్ సెక్రటరీ),వెల్దుర్తి ఆర్యవైశ్యసంఘం కార్యవర్గ సభ్యులు ఒంగోలు సాయిప్రసాద్,ఎ.కళ్యాణ్,ఐడియా శివ,సంపత్,శ్రీధర్,కొట్రాకాంత్,గోల్డ్‌శేషు,సంతోష్,అమ్మవారిశాల శీను, భువనగాయత్రి శక్తిపీఠం ఆలయ ట్రస్ట్‌బోర్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గాయత్రిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి

**బనగానపల్లె, అక్టోబర్5, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఉదయం అమ్మవారిని ప్రాతఃకాలం నందే మేల్కొపి ప్రాతఃకాల అర్చన, అభిషేకాధి విశేష పూజలు నిర్వహించామన్నారు. అనంతరం అమ్మవారిని గాయత్రిదేవి అలంకారంలో అందంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే అమ్మవారికి వేదపారాయణం, కుంకుమార్చన, లలిత పారాయణం, మహామంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి మహిళా మండలి సభ్యులు, వాసవి క్లబ్, వనతి క్లబ్ సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లారీ ఢీ.. బాలుడికి తీవ్ర గాయాలు

**ఆదోనిటౌన్, అక్టోబర్05, ప్రభాతవార్త;**



పట్టణశివారులోని ఆస్పరి రోడ్డులోని బైపాస్ వద్ద బైకును లారీ ఢీకొనడంతో ఆరేళ్ల బాలుడు జయదీప్‌కు శనివారం తీవ్ర గాయాలయ్యాయి. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం బి.యం.సూగూరు గ్రామానికి చెందిన బసవరాజు, ఆరేళ్లబాలుడు జయదీప్‌లు కలిసి ఆస్పరి మండలంలోని హాలిగేర గ్రామానికి బైకుపై వెళ్తున్నారు. పెట్రోల్ బంకు వద్ద లారీ బైకును ఢీకొనడంతో ఆరేళ్ల బాలుడు జయదీప్ కాలువకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆదోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స చేసిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు రెఫర్ చేశారు.

# ఘనంగా స్వాతివేడుకలు



**బనగానపల్లె, అక్టోబర్5, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలోని రవ్వలకొండ సమీపంలో గల చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి దేవస్థానం నందు శనివారం ఘనంగా స్వాతి వేడుకలు జరిగాయని దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షులు, ధర్మకర్త, నిర్మాణకర్త, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు మరియు ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా బాలిశెట్టి పావన నరసింహమూర్తి మాట్లాడుతూ ఉదయం నుంచి నవనరసింహ, నవగ్రహాలకు, పుట్టుశిల, స్వయంభు శివలింగానికి, పుట్ట, నాగులకు, శ్రీకృష్ణులకు, గర్భగుడిలో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి, శ్రీ పోతులూరు వీరబ్రహ్మంగారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి మధ్యాహ్నం అన్నదాన వితరణ గావించామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎలక్ట్రిషియన్ రమేష్, కృష్ణ, కృష్ణారెడ్డి, ప్రొద్దుటూరు ట్రస్ట్ సెక్రటరీ యు.రమణమ్మ, వెంకటసుబ్బమ్మ, కన్నయ్య, రాజు, మునికుమార్, తాడిపత్రికి చెందిన శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యన్నదాన ప్రసాద వితరణకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్05, ప్రభాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు శనివారంనాడు హైదరబాద్ వాస్తవ్యులు పి.వి.కృష్ణంరాజు అనుదాత రూ.1,00,501/-ల విరాళమును పర్యవేక్షకురాలు టి.హిమబిందుకు,అదే విధంగా కర్నూలు వాస్తవ్యులు జి.హరికిషన్‌సింగ్ కుటుంబ సభ్యులు రూ.1,00,116/-ల విరాళంను పర్యవేక్షకులు మదుసుధన్‌రెడ్డికి ఇరువురు దాతలు విడివిడిగా విరాళంను అందజేసారు.విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున దాతకు తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

# అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి...

- పంట కోత అనంతరం ధాన్యాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించండి :ఏఓ పవన్‌కుమార్

**వెలుగోడు, అక్టోబర్ 5, ప్రభాతవార్తః** వెలుగోడు మండలంలో శనివారం 50.2 మి.మీ వర్షపాతం నమోదైంది. వేల్పనూరు గ్రామంలోని మొక్క.జొన్న సోయాబీన్, పైర్లు ఏఓ పవన్‌కుమార్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఈ అకాలవర్షానికి మొక్కజొన్న పంట కోత అనంతరం పొలం కల్లంలో ఇతర బహిర్గత ప్రాంతాల్లో అరబోసుకున్న మొక్కజొన్న గింజలు తడిసి రైతులకు నష్టం జరిగినట్లు ఏఓ పవన్‌కుమార్ తెలిపారు. సదరు రైతుల వివరాలు ఉన్నతాధికారులకు పంపుతామని ఏఓ తెలిపారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే ఉప్పుద్రావణం స్ప్రే చేసుకోవాలని ఏఓ రైతులకు సూచించారు. పొలాల్లో, కలాల్లో నీరు నిల్వకుండా బయటకు తీసివేయాలని ఏఓ తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఓతో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది మహేంద్ర, స్వర్ణ, వేల్పనూరు తలారులు లింగేష్, ఈబు పలువురు రైతులు పాల్గొన్నారు.

# విద్యాధికారుల అదేశాలను తుంగలో తొక్కుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు

**కర్నూలు విద్య, అక్టోబర్ 5, ప్రభాతవార్తః** విద్యాధికారుల అదేశాలను తుంగలో తొక్కుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తునా న్నయని పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ పేర్కొన్నారు. ఈసందర్భంగా నగరంలో సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలకు పిడిఎస్‌యు ఆధ్వర్యంలో వెళ్లి తరగతులను బాయికాట్ చేయడం జరిగింది. ఈసందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 3 నుంచి 13వ తేది వరకు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలని విద్యాశాఖ మంత్రి అదేశాలు జారీచేసినప్పటికి వాటిని అమలుచేయకుండా జిల్లాలో ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థలు, నారాయణ జూనియర్ కళాశాల యాజమాన్యం సెలవు దినాల్లో కూడ తరగతులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న ఆర్ఐఓ, డిఈఓ అదేశాలను ఏ ఒక్క విదా ్యసంస్థలకు పంపించకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని మండిపడ్డారు. నేటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు సెలవుదినాల్లో తరగతులు నిర్వహిస్తే ప్రత్యక్షంగా విద్యాసంస్థలకు వెళ్లి పిడిఎస్‌యు నాయకులు తరగతులను బహిష్కరిస్తారని విద్యాసంస్థ యాజమాన్యాలకు తెలిపారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నగర నాయకులు విజయ్, దామోదర్, మధు, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు

**మిడుతూరు, అక్టోబర్ 05, ప్రభాతవార్త;** మిడుతూరులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో పూజలు అందుకున్నరు. ఉదయం భక్తులుభక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు పొందారు. ఉదయం దుర్గామాతను పల్లకిలో దేవాలయం చుట్టూ ఊరేగించారు. అదేవిధంగా ఇతర ప్రాంతాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, కాతా రామచంద్రారెడ్డి,తువ్వా నాగిరెడ్డి, తువ్వా రామనాగేశ్వర్‌రెడ్డి, దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ భూమా కృష్ణమోహన్, దొంతు కృష్ణమూర్తి, సత్యమయ్య, కటకం వెంకటేశ్వర్లు, దొంతు పరమయ్య, రమణయ్య, కాశయ్య, గిడ్డయ్య, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# అనుమతుల్లేని బోట్లను నివారించాలి

**కొత్తపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్తః** కృష్ణానదిలో అనుమతులు లేకుండా నడుపుతున్న బోట్లను నిలువరించాలని జడ్పీటిసి సభ్యులు సోమల సుధాకర్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కె సుధాకర్‌రెడ్డిలు కోరారు. వారు శనివారం మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిజమైన బోటు నిర్వాహకులకు న్యాయం చేయాలని ధర్నా నిర్వహించారు. అనంతరం బోటు నిర్వాహకులు జగపతిరావు, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లుతో కలిసి తహశీల్దార్ ఉమా రాణికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణానదిలో 25 కుటుంబాలు సిద్దేశ్వరం ఘాట్‌పై అధారపడి ఎన్నో ఏళ్లుగా తెలంగాణకు చెందిన సోమశిల, ఆంధ్రప్రదేశ్‌లోని సిద్దేశ్వరంకు బోటు తిపు ్పకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. సిద్దేశ్వరంకు చెందిన కొంతమంది వంశపారపర్యంగా కృష్ణానదిపై ప్రభుత్వ అనుమతులతో ప్రయాణికులను చేరవేసేవారన్నారు. అన్ని అనుమతులు వున్న మాపై కొందరు వ్యక్తులు అనుమతులు లేకుండా ఫిట్‌నెస్ లేకుండా, లైఫ్ జాకెట్స్ లేకున్నా మాబోట్లు తిరగాలని మా బోట్లను దౌర్జన్యంగా అపి వారి బోట్లలో ప్రయాణికులను చేరవేస్తున్నారన్నారు. అనుమతులు లేని బోట్లను తిప్పుతూ మా జీవనోపాధిని కాలరాస్తున్నారని వారు వాపోయారు. దౌర్జ న్యంగా బోట్లను నడిపేవారిపై చర్యలు తీసుకొని వారి అగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. స్పందించిన తహశీల్దార్ బోటు నిర్వాహకుల సమస్యలను సంబంధిత శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో బోటు నిర్వాహకులు కురుమయ్య, ఎం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక స్వేచ్ఛను హరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి...!

: దళిత విలేఖర్లపై అక్రమ కేసులు పెడితే ఉద్యమిస్తాం: మల్లేల వెంకట్రావు

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్05, ప్రభాతవార్త**

ప్రజలకు-ప్రభుత్వానికి మధ్యవారుదులుగా వ్యవహరించి నిజాలు నిర్భయంగా ప్రచురించే పత్రికల స్వేచ్ఛను హరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు మల్లేల వెంకట్రావు పునర్దుఘాంటించారు.శనివారంనాడు సుండిపెంటలో జరిగిన ఓ వివాహ వేడుకకు హజరైన ఆయన విలేఖర్లతో మాట్లాడారు.శ్రీశైలం మండలంలో పత్రిక విలేఖర్లుగా పనిచేస్తున్న దళిత విలేఖర్లపై అక్రమ కేసులు బనాయించడం సరికాదని దీనిని తీవ్రంగా ఖండించడం జరుగుతుందని వా ్యక్యనించారు.ప్రభుత్వ అధికారులు,పాలక పార్టి నాయకులు తమ స్వార్ధరాజకీయాల కోసం కేసులు పెడితే దళిత నాయకులుగా చూస్తూ ఊరకుండబోమని అవసరమైతే ఉద్యమిస్తామని చెప్పారు.ఇక్కడ జరుగుతున్న విషాయాలు అనేక అంశాలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు.వార్తలు రాస్తే ఎవరికో ప్రయేజనం కోసం మా విలేఖర్లపై తప్పుడు కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఇకనైన ఈ దోరణి పోలిసు యంత్రాంగం మారకుండా ప్రవేటు పంచాయితీలు చేయడానికి పోలీసులకు ఏమి పని ఉందని అన్నారు. ఒక ప్రక్క ముఖ్యమంత్రి,డ్యూప్యూటి ముఖ్యమంత్రి పత్రిక ప్రతినిధుల జోలికి వెళ్లవద్దని వెల్లడిపరుస్తున్నారని చెప్పారు.పత్రిక విలేఖర్లకు సంబందించి ప్రెస్‌కౌన్సిల్‌కు రిపోర్టులు చేయండి,అదే విధంగా అయా చానళ్లకు,పత్రిక ఆధినేతలకు రిపోర్టు చేయండి,వారి అసోషేషియన్‌లకు రిపోర్టు చేయండి అదేమి లేకుండా మీఇష్టం వచ్చినట్లు మీరు ఎవడో ఒత్తిడి చేసాడని,ఎవడో వ్యాపకం కోసం మీరు ఇక్కడ మా దళిత విలేఖర్లపై కేసులు పెడితే మేము కూడా రాష్ట్రవ్యాప్తంగా మీమీ వ్యవహారాలపైన,మీ కుటుంబాలపై ఉన్నా అస్థిపాస్తులను వెలికితీసి మేము కూడా ఏసిబి కేసులు పెట్టాదానికి మా సంఘం సిద్దంగా ఉందని వ్యాఖ్యనించారు.మా విలేఖర్ల జోలికి చట్టం పేరుతో వచ్చి పత్రిక స్వేచ్ఛను హరించే ప్రయత్నం చేస్తే మేము ఉద్యమించడం జరుగుతుందని హెచ్చరించారు.ప్రజల గొంతు,పత్రికల గొంతును నొక్కే ప్రయత్నం చేస్తే తప్పనిసరిగా మేము కూడా మీ ఉద్యోగాలు పోయేదాకా పోరాటం చేస్తామని అన్నారు.ఇకనైన పోలిసు యంత్రాంగం మీరు చట్ట ప్రకారం చట్టాన్ని గౌరవించి కేసులు కట్టండి,అదే విధంగా మీరు అనేక కేసుల్లో విచారణ జరిపి అ తరువాత ఎఫ్.ఐ.ఆర్‌లు కట్టండి లేదు బాదీతులను పిలిచి ఇద్దరిని విచారించి అడిగి అ తరువాత కేసులు కట్టాలనే కనీస జ్ఞానం లేకుండా కేసులు బనాయించడం సరికాదని తెలిపారు..ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి గోద జాన్‌పాల్,మాలమహానాడు సీనీయర్ నాయకులు బేతాళ శరత్‌బాబు,స్థానిక మాలమా హనాడు నాయకులు ఉమ్మడి శేషు,దాల యేహన్,గంగుమాల మరియబాబు, అనంతపురం,కర్నూలు జిల్లాల మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

# పేదప్రజలను ఇబ్బంది పెట్టొద్దు..!

- పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరికి పనులు చేయాలి
- అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి పక్కా గృహం మంజూరు చేయాలి
- ప్రభుత్వ కార్యక్రమాలలో సర్పంచ్‌లు,ఎంపిటిసిలను భాగస్వామ్యం చేయాలి
- మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



**పెద్దకడుబూరు,అక్టోబరు 5,ప్రభాతవార్త** ప్రభుత్వ కార్యాలయాలకు పనుల కోసం వచ్చే పేదప్రజలను ఇబ్బంది పెట్టకుండ పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరికి అధికారులు పనులు చేయాలని మరీ ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాలలో ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలను భాగస్వామ్యం చేయాలని మంత్రాలయం వైసిపి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆయా శాఖల అధికారులను కోరారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు ఎంపిపి శ్రీవిద్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి హాజరై ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులతో ప్రజాసమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య,పారిశుద్ధ్య పనులు,డ్రైనేజీలు, సిసిరోడ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమానికి సంబంధించి ముందస్తుగా సర్పంచ్‌లు, ఎంపిటిసిలకు సమాచారం అందించాలని,ప్రజాప్రతినిధులు చేపట్టే అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు పంపాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయకుండ అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా మండల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రతి శాఖకు సంబంధించిన అధికారి ప్రతి 3నెలలకు ఓసారి జరిగే సర్వసభ్య సమావేశానికి తప్పకుండ హాజరు కావాలన్నారు. అనంతరం ఇటీవల పెద్దకడుబూరు గ్రామానికి చెందిన మంచోది గొబ్బు శాంతిరాజు గుడిసె పూర్తిగా కాలిపోవడంతో ఎమ్మెల్యే అక్కడికివెళ్లి అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. తక్షణమే వీరికి పక్కా గృహాన్ని మంజూరు చేయాలని హౌసింగ్ అధికారులను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీవిద్య,జడ్‌పిటిసి సభ్యులు రాజేశ్వరి,వైసిపి జిల్లా కార్యదర్శి పురుషోత్తంరెడ్డి,మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,గ్రామ సర్పంచ్ రామాంజనేయులు,చంద్రశేఖర్ ఆచారి, ముక్కరన్న, అర్లప్ప,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రిదేవి అలంకారంలో పెద్దమ్మ తల్లి



**నందవరం, అక్టోబర్ 5, ప్రభాతవార్తః** దేవి శరన్నవరాత్రుల మహోత్స వ వేడుకల్లో భాగంగా మూడవ రోజు శనివారం ఆశ్వీజ మాసం శుక్లపక్షం తదియ నాడు పెద్దమ్మ తల్లి శ్రీ గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి విశేష అభిషేకం, కుంకుమార్చన, పంచద్రవ్యాలతో పూజలు చేశారు. సాయంత్రం కుంకుమార్చనలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈతల్లి శిరస్సు యందు బ్రహ్మ హృదయమందు శిష్ణువు శిఖయందు రుద్రుడు నివసిస్తుండగా త్రిమూర్త్యాంశంగా గాయత్రీదేవి వెలుగొందుచున్నది. సమస్త దేవతా మంత్రాలకీ గాయంత్రీ మంత్రంతో అనుబంధం వుంది. గాయత్రీ మంత్రంతో సంప్రోక్షణ చేసిన తరువాత అయా దేవతలకు అన్నాదులు ప్రసాదాలు నివేదన చేయబడతాయి. గాయత్రీ అమ్మవారిని దర్శించటం వల్ల ఆరోగ్యం లభిస్తుంది. గాయత్రి మాతను దర్శించడం వలన సకల మంత్ర సిద్ధి తేజస్సు, జ్ఞానం పొందుతారని పురోహితులు శ్రీధర్ స్వామి దేవాలయం పూజారి తిరుమలరెడ్డి తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి ; ఎంపీడీఓ వరలక్ష్మి

- విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు



**హాలహర్వి, అక్టోబర్05, ప్రభాతవార్త;** మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీఓ వరలక్ష్మి ఆదేశించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధులతో తాగునీటి సమస్య, పారిశుద్ధ్యం తదితర అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మల్లెల ఆల్ ఫ్రెడ్‌రాజుకి ఘనంగా సన్మానం



**ఎమ్మిగనూరు , అక్టోబర్ 05 ప్రభాతవార్త:** మానవతావాది, సమాజ సేవకుడు, మల్లెల గ్రూప్స్ అధినేత మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజుకి శనివారం ఎమ్మిగనూరు ఫుట్‌బాల్ క్లబ్ అధ్వర్యంలో ఘనంగా సన్మాంచారు. ఇటీవల విజయవాడలో వరదలు సంభవించిన కారణంగా మన ఎమ్మిగనూరు నుండి సేవా దృక్పథంతో దాదాపు రూ.10లక్షలు విలువ చేసే దుప్పట్లు, ఆహార పదార్థాలు, సామాగ్రి వంటి ఎన్నో పరికరాలను వరద బాధితులకు అందచేసి మరొకసారి ఎమ్మిగనూరు నుండి మానవత్వం చాటుకున్నందుకు ఎమ్మిగనూరు ఫుట్‌బాల్ క్లబ్ తరుపున ఘనంగా సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో వైఎఫ్‌సి సీనియర్లు ప్రసాద్, విక్రమ్, ముని, రఘు, ఈరన్న, శ్రీనివాసులు, శ్రీరామ్, చాంద్, నసరుల్లా భేగ్, క్రీడాకారులు అదేవిధంగా మల్లెల గ్రూప్ సభ్యులు జడ రవి, న్యూలైఫ్ సామేలు, సతీష్‌లు పాల్గొన్నారు.

## స్వీపర్, స్కావెంజర్స్ సమస్యలు పరిష్కారించాలి



**నందికొట్కూరు,అక్టోబర్ 5,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్వీపర్స్ మరియు స్కావెంజర్స్ సమస్యలు వెంటనే పరిష్కారించాలని ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం తహసీల్దార్ బి.శ్రీనువాసులు కు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వి.రఘురాంమూర్తి మాట్లాడుతు జీవో నెంబర్ 108 ప్రకారం రూ.11,500లు వేతనం కార్మికులకు ఇవ్వాలని, అలాగే పాత బకాయి వేతనాలు చెల్లించాలని, రాజకీయ జోక్యం చేయరాదని, వారికి ఉద్యోగ భద్రత కలిపిస్తూ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి మహిళా సమాఖ్య నాయకురాలు రజితమ్మ, సులోచనమ్మ, స్వీపర్స్ మరియు ఆయా యూనియన్ నాయకురాలలు మద్దమ్మ, సుశీలమ్మ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మూడుసార్లు బయోమెట్రిక్ వేయాలి-ఎంపిడిఓ

**జూపాడుబంగ్లా, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ప్రతి రోజు కార్యాయలంలోనే అందుబాటులో ఉంటూ ఒక్కొక్కరు ఉదయం, మధ్యాహ్నం,సాయంత్రం మూడుసార్లు బయోమెట్రిక్ వేయాలని ఎంపిడి గోపిక ృష్ణ ఆదేశించారు. జూపాడుబంగ్లాలోని సచివాలయం-1ను ఆయన ఆకస్మికంగా తనికీ చేశారు. ఈ సందర్బంగా ఆయన సచివాలయానికి సంబందించిన పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఎంపిడిఓ మాట్లాడుతూ కొందరు సాకులు చెబుతూ బయటికి వెళ్లి తిరిగి రాకుండా వుండడం, మరి కొందరు ఎక్కడికి..ఏ పనిమీద వెళ్తున్నారో..ఎపుడు వస్తారో తోటి ఉద్యోగులకు సైతం చెప్పకుండా వెళ్తున్న వారు ఇక నుండి మారాలన్నారు. సచివాలయ సేవలకు వచ్చే రుసుము ఎప్పటికపుడు గ్రామ వార్డు సచివాలయ ఖాతాలో జమచేయాలన్నారు. వీటి సంబందించిన సొమ్ము రూ .500లకు మించి సచివాయ సిబ్బంది దగ్గర ఉంచుకోకూడదన్నారు. గతంలో ఏ విధంగా పనిచేశారన్న విషయంతో తనకు అవసరం లేదని, ఇక నుండి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా సమయం పాలన పాటించాలన్నారు. ఉద్యోగులు సెలవులు పెట్టే ముందు డిడిఓతో లీవ్ అప్రూవల్ చేయించుకుని, ఎంపిడిఓ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని, అదే విధంగా సంబందిత శాఖలకు చెందిన అధికారులకు కూడా లీవ్ సమాచారం ఇవ్వాలన్నారు. జిఎస్‌డబ్ల్యూ రికార్డులన్ని అప్‌డేట్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్యకార్యకర్తలు వ్యాక్సిన్ వేసేందుకు వెళ్లినా, గ్రామంలో ఇంటింకి తిరిగినా ఫోటోలు ఏఎన్‌ఎం గ్రూపులో అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాముడు, ఆరోగ్యకార్యకర్త విక్టోరియా, వెల్ఫేర్ అసిసెంట్ ధనుంజయలు పాల్గొన్నారు.



## కడప ఆర్డీని కలిసిన డిఎంహెచ్‌ఓ సిబ్బంది



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 5, ప్రభాతవార్తః** నిన్నటి దినం కడప డాక్టర్ రామగిడ్డయ్య ఆర్డీగా బాధ్యతలు చేపట్టిన తరువాత మర్యాదపూర్వకంగా కర్నూలు డిఎంహెచ్ అఫీసు సిబ్బంది కలువడం జరిగింది. గతంలో కర్నూలు డిఎంహెచ్ఓగా పనిచేసిన రామగిడ్డయ్యను సీనియర్ అసిస్టెంట్ మధు, జూనియర్ అసిస్టెంట్ రమేష్, కడప ఆర్డీగా బాధ్యతలు చేపట్టిన రామగిడ్డయ్యను కలిసి పుష్పగుచ్ఛం ఇవ్వడం జరిగింది. ఈసందర్బంగా రామగిరి మాట్లాడుతూ కర్నూలు నుంచి వీరు రావడం చాల సంతోషాన్ని కలిగించిందని ఆనందం వ్యక్తం చేశారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

:- మంత్రాలయం వైసిపి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



**పెద్దకడుబూరు,అక్టోబరు 5,ప్రభాతవార్త :** ప్రైవేటు ఆసుపత్రులకు వచ్చే పేదప్రజలకు సైతం మెరుగైన వైద్యం అందించాలని మంత్రాలయం వైసిపి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదోని మధు ఆసుపత్రి వైద్యులు వి విశ్వనాథ్,దేవనగౌడ్‌లను కోరారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఆదోని మధు ఆసుపత్రి వైద్యుల ఆద్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలు కూడా ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఉచిత మెడికల్ క్యాంపు సందర్బంగా 150మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు మధు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామాంజనేయులు,వైసిపి నాయకులు పురుషోత ్తంరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



**శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబర్05,ప్రభాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంను శనివారంనాడు ఏపి హైకోర్టు న్యాయమూర్తి వెంకట జ్యోతిర్మయి ప్రతాప్ శనివారంనాడు శ్రీశైల మల్లన్న దర్శనార్ధమై కుటుంబ సమేతంగా శ్రీశైలంకు చేరుకున్నారు.వారికి ఆలయ రాజగోపురం వద్ద దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు ,ఆధికారులు సాదర స్వాగతం పలికారు.అనంతరం శ్రీస్వామిఅమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో అర్చకస్వాములు,వేదపండితులు ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు.

## బాలత్రిపుర సుందరీ దేవిగా వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు

= పెద్ద ఎత్తున పాల్గొన్న ఆర్యవైశ్య సోదర సోదరీమణులు



**గడివేముల, సెప్టెంబర్05, ప్రభాతవార్త;** గడివేములలో వెలిసిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శనివారంనాడు బాల త్రిపుర సుందరీ దేవిగా వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు వసంతలక్ష్మి సత్యనారాయణశర్మల ఆధ్వర్యంలో అశ్వయుజ శుద్ధ తదియ శనివారం స్వాతి నక్షత్రం శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి అష్టోత్తర శతనామావలి పటించారు. అనంతరం మహామంగలహారతి, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వసంతలక్ష్మి మాట్లాడుతూ మూడో రోజు వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు బాలా త్రిపుర సుందరీదేవిగ దర్శనమిచ్చిందని, మనసు, బుద్ధి, చిత్తం ఈ దేవి ఆధీనంలో ఉంటాయని,అభయ హస్త ముద్రతో ఉండే ఈ తల్లి అనుగ్రహం కోసం ఉపాసకులు బాలార్చన చేస్తారన్నారు. ఈరోజు రెండు నుంచి పదేళ్లలోపు బాలికలను అమ్మవారి స్వరూపంగా భావించి పూజించి కొత్త బట్టలు పెడతారన్నారు. అలాగే గోమాత పూజించడం వల్ల సర్వపాపాఉ నశిస్తాయని, గోమహత్య వర ్నము ఉదయం పఠిస్తే బ్రహ్మ హత్యా మహా పాతకములన్నియు తొలగునని, ప్రతి అమావాస్యనాడు పఠిస్తే మూడు నెల మహాపాపములు తొలగుతాయన్నారు. నిత్యం సంధ్యవేళ పటించిన మహాలక్ష్మి అనుగ్రహం కలుగునున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బి.మధుసూదనగుప్త, ఉపాధ్యక్షులు ఆర్.సతీష్‌కుమార్, ఎన్.మల్లికార్జున, కార్యదర్శి సివి రమణయ్య, కోశాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, ఉప కార్యదర్శి సురేష్‌కుమార్, సలహాదారులు బుజ్జయ్య, ఈపూరి పద్మనాభయ్య, శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, యువతి, యువకులు, పిల్లలు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు ఆన్‌లైన్ అఫ్లైన్, హైబ్రిడ్ విధానంలో దరఖాస్తులు



**నందికొట్కూరు,అక్టోబర్ 5,ప్రభాతవార్త:** నందికొట్కూరు ప్రొహిబిషన్ మరియు ఎక్స్‌సైజ్ పరిధిలోని నందికొట్కూరు, మిడుతూరు, జూపాడుబంగ్లా, పగిడ్యాల మండలాల్లో మొత్తం 10 మద్యం దుకాణాలు 2024-26 లీజ్ సంవత్సరానికి గాను ఆన్‌లైన్, అఫ్లైన్, హైబ్రిడ్ విధానంలో దరఖాస్తులు చేసుకోవచ్చునని, అన్ని సిద్ధంగా ఉన్నాయని సి.ఐ.రామాంజనేయులు తెలిపారు. శనివారం తన కార్యాలయంలో మాట్లాడుతు ఒక దరఖాస్తుదారుడు ఒకే దుకాణానికి ఎన్ని అప్లికేషన్లు అయిన వేసుకోవచ్చునని, ఎన్ని లైసెన్స్‌లైన పొంద వచ్చునని ఆయన తెలిపారు. ఇలాంటి నూతన సులభతరం విధానాలతో ఈ పాలసీని ప్రభుత్వం రూపొంధించడం జరిగిందని సి.ఐ. తెలిపారు ఏ దుకాణానికి దరఖాస్తు చేయదలుచుకున్నారో వాటి వివరాలు పూరించి రూ.2 లక్షల సొమ్మును చలానా లేదా బ్యాంక్ డి.డి. రూపంలో కానీ చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. నందికొట్కూరు మున్సిపాల్టిలో 4, నందికొట్కూరు రూరల్ 2, మిడుతూరు మండలంలో 2, జూపాడుబంగ్లా మండలంలో 1, పగిడ్యాల మండలంలో 1, దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందని, పైన పేర్కొన్న అన్ని దుకాణాలకు సంవత్సరానికి రూ. 55 లక్షలు లైసెన్స్ ఫీజుగా ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై జప్రుల్లా పాల్గొన్నారు.

## శారదా దేవిగా అమ్మవారు

**చాగలమర్రి,అక్టోబర్ 5,ప్రభాతవార్త:** దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా మూడవ రోజు మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో శనివారం అమ్మవారు శారదాదేవిగా ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవరాకి రుద్రాభిషేకం,నవగ్రమా జపములు, స్వస్థివాచకం, దేవి నవగ్రహా భాగవత పారాయణం, తన్మయ సూక్తం, దీక్షహోమం, సుదర్శన మూలమంత్ర హోమం, మంగళ తీర్థప్రసాదం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజలు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వంకదార లక్ష్మణబాబు అధ్వర్యంలో జరిగాయి. అలాగే అలయ కమిటీ అధ్యక్షుడు ముడియం నరసింహ్మారావు బింగుమల్ల రామశేషయ్య,రాజేశ్వరి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంఒల ఆలయ కమిటీ నిర్వాహకులు ముడియం మాధవ, ఆర్యవైశ్య కమిటి సభ్యులు నవతా ప్రసాద్, మల్లికార్జునబాబు, ముడియం రామక్రిష్ణ, గోపాలక్రిష్ణ, వెంకటరమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణదేవి గా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి



**నందికొట్కూరు,అక్టోబర్ 5,ప్రభాతవార్త:** దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా మూడవ రోజు శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి అత్యంత వైభవ అలంకారంలో శ్రీ అన్నపూర్ణదేవి గా భక్తులకు దర్శన మిచ్చారు. శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి అభిషేకాలు,హోమాలు చేశారు. సాయంత్రం కుంకుమార్చనలు, శ్రీతేజశ్వవర్ నాట్యచార్యుల బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నిర్వాహకులు వీరబొమ్మ నాగసత్యనారాయణ, అల్వాల రాంమూర్తి, ఆర్వేటి సుబ్రమణ్యం, దిండుకుర్తి నాగేశ్వరరావు, బచ్చు శ్రీనువాసులు,గ్రంధి కృష్ణమూర్తి, కల్కి శ్రీనువాసులు, బీమిశెట్టి జయరామకృష్ణ, మాకా లక్ష్మయ్య శెట్టి, పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు నగర పంచాయతీ అభివృద్ధికి సహకరించండి

**గూడూరు,అక్టోబర్ 5, ప్రభాతవార్త ః** గూడూరు నగర పంచాయతీ అభివృద్ధికి సహకిరించాలని నగర పంచాయతీ కమీషనర్ నాగరాజు కోరారు. శనివారం ఆయన గూడూరు నగర పంచాయతీ కమీషనర్‌గా పదవీ భాద్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్లు అస్లాం,లక్ష్మన్న,పాలక మండలి సభ్యులంతా కమీషనర్‌కు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం కమీషనర్ నాగరాజు పాలక వర్గం సభ్యులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి అందించే నిధులతో నగర పంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు పాలకవర్గం అంతా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఖలీల్,నందకిశోర్,డ్రైవర్ మద్దిలేటి,టీచర్ కిశోర్,కోఆప్షన్ సభ్యులు మదర్‌సాబ్,స్థానిక వైకాపా నాయకులు పత్తిరంగడు,దుండుశ్రీను,రాజు,ప్రభాకర్,సమీర్,ఖయ్యూం మౌలాలి,రహంతుల్లా,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులు,దాడులు చేయడం వైసిపి నైజం



**దేవనకొండ,అక్టోబరు 5,ప్రభాతవార్త**

బెదిరింపులు,దాడులు చేయడం వైసిపి నైజం అని టిడిపి మండల నాయకులు బడిగింజల రంగన్న,ఆకుల వీరేష్,కప్పట్రాళ్ల మల్లికార్జున,వెలమకూరు సర్పంచ్ భాస్కర్,వెంకటస్వామి గౌడ్‌లు అనా ్నరు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. మండల పరిధిలోని జిల్లేడుబుడకల గ్రామ సమీపంలో గాలిమరల ఆఫీసు సిబ్బందిపై వైసిపి నాయకులు దాడులు చేస్తే టిడిపి నాయకులు దాడి చేశారని ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడిన మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. బెదిరింపులకు గురిచేయడం మాట వినకపోతే దాడులు,రౌడీయిజం చేయడం వైసిపి నాయకులకు పరిపాటిగా మారిందని ఆరోపించారు. టిడిపి అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అని వారు గుర్తు చేశారు. వైసిపి నాయకులు దాడులు చేసి టిడిపి నాయకులపై నెట్టితే ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు రవికుమార్,టిడిపి నాయకులు బండ్లయ్య,రాజాసాహెబ్,గిడ్డయ్య గౌడ్,కాసీం, బండపల్లి శీను,తిమ్మయ్య,బాలకృష్ణ,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల ఔదార్యం

-అనాథ కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్లుదేవకుంట(మంత్రాలయం),అక్టోబర్ 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామ సచివాలయ ఉద్యోగులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు.అనాథ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటారు.వివరాల మేరకు గ్రామానికి చెందిన గుండ్రామి బీసన్న అనేవ్యక్తి గతకొద్ది రోజులక్రితం అనారోగ్యంతో మృతిచెందాడు.భార్యకుకూడా అనారోగ్యం కావడంతో గ్రామ సచివాలయ ఉద్యోగులు స్పందించి వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని సంకల్పించారు.వీరు నిరుపేద కుటుంబం కావడంతో రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి నెలకొంది.అయితే వీరి కుటుంబాన్ని ఆదుకునే నిమిత్తం గ్రామ సచివాలయ ఉద్యోగులు రూ.6000 ఆర్థిక సహాయాన్ని బీసన్న భార్య లక్ష్మికి శనివారం అందజేశారు.తద్వారా ఉద్యోగులు మాలోకూడా మానవత్వం ఉందని నిరూపించారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేష్,విఆర్ఓ నాగేష్,విఏఏ లక్ష్మిరెడ్డి,సర్వేయర్ భవిత,డిఏ రాధ,ఏఎన్ఎం గౌరమ్మ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ రిజ్వానా,ఆశావర్కర్ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ప్రభుత్వం తోనే ప్రజా సంక్షేమం



**చాగలమర్రి,అక్టోబర్ 5,ప్రభాతవార్త:** తెలుగుదేశం పారీ ప్రభుత్వం తోనే ప్రజా సంక్షేమం అమలు అవుతుందని అందుకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అడుగులు వేస్తున్నారని ఆళ్ళగడ్డ టి.డి.పి. నాయకుడు భార్గవ్‌రామ్‌నాయుడు తెలిపారు. శనివారం మండలంలోని గొడుగునూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు సూర్యనారాయణ కుమారుడి వివాహానికి హాజరయి వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతు చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు పరుస్తూ వస్తున్నారని తొందరలోనే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజల ముందుకు వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో సర్పంచులకు ఎన్నడు నిధులు విడుదల చేయలేదని, టిడిపి అధికారం చేపట్టగానే సర్పంచులకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ గ్రామాభివృద్ధికి నిధులు విడుదల చేశారని తెలిపారు. ఆళ్ళగడ్డ తాలూకాలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నియోజకవర్గం అభివృద్ధికి తీవ్రంగా కృషిచేస్తున్నారని, ఇటీవలే సి.యం.ను ఎమ్మెల్యే కలిసి నియోజవక్గరం అభివృద్ధి గురించి ఎమ్మెల్యే వివరించగా ఆయన అమోదం తెలిపారన్నారు. మూడు నెలల కాలంలో టిడిపి పాలనలో ఏమి చేసిందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని వారి విమర్శలకు అర్థం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసింహ్మారెడ్డి, ఎం.పి.టి.సి.ఇన్‌చార్జి జట్టి నాగరాజు, సత్యహారిచంద్ర, గురుశేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, శేఖర్‌రెడ్డి శ్రీనివాసరెడ్డి,, రాంమోహాన్‌రెడ్డి, అసీఫ్ గఫార్,సురేష్, రాజేష్, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అన్నదానం చేయడంతో ప్రశాంతత

**వెల్దుర్తి, అక్టోబర్5,ప్రభాతవార్త**

నిరుపేదలకు అన్నదానం చేయడంతో మానసిక ప్రశాంతత దొరుకుతుందని హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు అన్నారు.పట్టణ సమీపంలోని జాతీయరహాదారి ప్రక్కన భువనగాయత్రిదేవి ఆలయంలో శనివారం అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్బంగా పట్టణంలోని నారాయరెడ్డినగర్‌లో నివాసముంటున్న నిరుపేదలకు హరిసింహానాయుడు వెళ్లి ఆహారపొట్లాలు(అన్నదానం) చేశారు.ముందుగా తన ఇంట్లో భువనగాయత్రీదేవి అమ్మవారికి కుటుంబసభ్యులతో కలిసి కుంకుమార్చన,అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఈ సేవా కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు శ్రీకాంత్, ఈశ్వరయ్య,అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో, ఏపీవోలకు శేష వస్త్రాలు అందజేత

**గడివేముల, అక్టోబర్ 05, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాలలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రుల కార్యక్రమాలకు శనివారంనాడు గడివేముల ఆర్యవైశ్య సోదరుల ఆహ్వానం మేరకు ఆర్యవైశ్య సోదరులు ఎంపీడీఓ వాసుదేవగుప్త, ఏపీఓ బాల వెంకటరమణ హాజరయ్యారు. గడివేముల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య సోదర సోదరీమణుల ఆధ్వర్యంలో ఎంపీడీఓ వాసుదేవగుప్త, ఏపీఓ బాల వెంకటరమణలకు శేష వస్త్రాలు అందజేసి చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్మమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదన్‌గుపాత , బొంతల సుధాకర్, గ్రంధి అనిల్‌కుమార్, ఈపూరి రాఘవేంద్ర, గ్రంధి రాజేష్, ఆర్.మల్లికార్జున, ఈపూరి మహేష్‌బాబు, రామ్‌సాయి, షణ్ముఖ సాయి, రాజేష్‌కుమార్, మురళి, నాగేశ్వరరావు, ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న రైతుల కళ్లల్లో.. కన్నీరు..!

**: వరుసగా కురుస్తున్న వర్షాలతో భారీ నష్టం**



**నందికొట్కూరుటౌన్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** ఇటీవల కురుస్తున్న వరుస వర్షాలు మొక్కజొన్న రైతుల కన్నీళ్లను నింపుతున్నాయి. ఖరీఫ్ అరంభ దశలో అరకొర వర్షాలు కురిసినా తరువాత ఈ సంవత్సరం వరుణుడు కరుణించి మంచి వానలు కురియడంతో మొక్కజొన్న రైతుల ఊపిరి పీల్చుకున్నారు. అశల జూదంగా మారిన వ్యవసాయంలో ప్రకృతి ప్రకోపానికి రైతులు మరోసారి కుదేలయ్యారు. అశించిన మేర మొక్కజొన్న దిగుబడులు ఉండడం, దీనికి తోడు ధర కూడా అశాజనకంగా ఉండడంతో ఈ సంవత్సరమైనా అంతో ఇంతో చేసిన అప్పులు తీర్చుదామనుకుని రైతులు మొక్కజొన్న కోతలు మొదలు పెట్టారు. కోత కోసిన వెంటనే వరుణ దేవుడు ప్రతాపం చూపడంతో చేతికొచ్చిన పంట వర్షార్పణం అవుతుంది. కోసిన మొక్కజొన్నను కల్లాలలో, పొలాల్లో అరబోసుకున్న రైతులు దినదినగండంగా పంటను వర్షం దెబ్బతో కాపాడుకోలేకపోయారు. శుక్రవారం అర్ధరాత్రి నందికొట్కూరు ప్రాంతంలో కురిసిన వర్షానికి మొక్కజొన్నలు దాదాపు అన్నీ నానిపోయాయి. తాత్కాలికంగా కొందరు కుప్పలు వేసి పట్టాలు కప్పుకున్నా భారీ చినుకుల కారణంగా పంట అంతా చెమ్మ వచ్చింది. మొక్కజొన్న ఒక్కసారి నానితే మళ్లీ అరబెట్టాలంటే కనీసం మరో నాలుగు రోజులు పడుతుందని రైతులు వాపోతున్నారు. కొద్ది రోజుల కిందటి వరకు క్వింటం మొక్కజొన్నలు రూ.3వేలు ఉండగా రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఇపుడు కురుస్తున్న వర్షాలతో పంట నానిందని, ఫంగస్ వచ్చిందని వ్యాపారులు ధరను పూర్తిగా తగ్గించి వేయడంతో నిన్న మొన్నటి వరకు సంతోషంగా ఉన్న రైతాంగం కళ్లల్లో కన్నీరు వస్తుంది. బహిరంగ మార్కెట్‌లో మొక్కజొన్నకు భారీగా డిమాండ్ ఉన్నప్పటికీ ధర ఒక్కసారిగా రూ.3వేల నుంచి రూ.2,300లకు దిగి వచ్చిందని రైతులు అంటున్నారు. వర్షంతో నానిన సరుకు కొనాలంటే వ్యాపారులు ముందుకు రాకపోవడంతో చాలా మంది రైతులు చేసేది లేక రూ.2వేలకు సైతం తమ పంటను అమ్ముకుంటున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మొక్కజొన్న దిగుబడి కాస్త పెరిగిందనుకుంటే వరుణ దేవుడే ప్రతాపం చేపడంతో రైతుల పరిస్థితి 'అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి'లా తయారైంది. నందికొట్కూరు రైతాంగం కొందరు స్థానిక మార్కెట్‌యార్డులో మొక్కజొన్నలు అరబోసుకోగా వర్షానికి పూర్తిగా నానిపోయాయి. మొక్కజొన్న రైతులతో పాటు ఉల్లి రైతులు కూడా ఈ వర్షాల దెబ్బకు కుదేలయ్యారు. నానిన ఉల్లిని మార్కెట్‌యార్డుకు తరలించి అక్కడ అరబోసుకున్నారు. పంట ఉత్పత్తులను రక్షించుకునేందుకు మార్కెట్‌యార్డు అధికారులు కవర్లను(తాట్‌పారాలు) అందజేసి ఉంటే తమకు ఇంత నష్టం వాటిల్లేది కాదని బాధిత రైతులు అంటున్నారు.



**మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి :** నిన్నటి వరకు బహిరంగ మార్కెట్‌లో ఒక క్వింటా మొక్కజొన్న సుమారు రూ.2600ల నుంచి రూ.2800ల ధర పలుకుతుండడం, ప్రభుత్వ మద్దతు ధర రూ.2,250లు ఉండడంతో రైతులు తమ పంటను బహిరంగ మార్కెట్‌లోనే విక్రయించుకున్నారు. అయితే నేడు వర్షాల కారణంగా వ్యాపారులు సరుకు ఎంత బాగున్నా రైతుల పరిస్థితులను అసరాగా చేసుకుని రూ.2వేల లోపే అడుగుతుండడంతో రైతులు మార్కెట్‌యార్డులో మొక్కజొన్న కొనుగోళ్లను ప్రారంభించి తమను అదుకోవాలని వేడుకుంటున్నారు.

# నల్లమల చెంచుల అభివృద్ధి.. విద్యతోనే సాధ్యం

**: ప్రధానమంత్రి జనమన్ పథకం రూ.2.30కోట్ల నిధులు**
**: జిల్లా కలెక్టర్ రాజకుమారి, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ**



**ఆత్మకూరు, అక్టోబర్05, ప్రభాతవార్త:** నల్లమలలో నివశించే చెంచు గిరిజనుల అభివృద్ధి విద్యతోనే సాధ్యమవుతుందని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని కొట్టాలచెరువు గ్రామంలో ప్రధానమంత్రి జనమన్ పథకంలో భాగంగా నూతనంగా గిరిజన విద్యార్థులకు వసతి గృహంను ఏర్పాటు చేసేందుకు రూ.2.30కోట్లు నిధులతో నిర్మిస్తున్న నూతన భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ముందుగా చెంచు గిరిజనులు జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరెడ్డిలను మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. రూ.2.30కోట్లతో నిర్మించిన శిలాఫలకాన్ని ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహిచి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెంచు గిరిజనుల గూడెలలో వారి అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించి వారి అభ్యున్నతికి పాటుపడుతుందని అన్నారు. ముఖ్యంగా చెంచు గూడెలలో విద్య, వైద్యం, మౌళిక సదుపాయాలు కల్పించి పౌష్టికాహారం అందించే విదంగా ప్రభుత్వ అధికార యంత్రాంగం పనిచేస్తుందని అన్నారు. అనంతరం శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో శ్రీశైలం నియోజకవర్గంలోని అత్యధిక చెంచు గూడెలు ఉన్నాయని గుర్తు చేశారు. చెంచు గిరిజన విద్యాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను గిరిజనులకు అమలు చేయడం హర్శించదగ విషయమని అన్నారు. సంప్రదాయాలను వీడకుండా ఆదునిక ప్రపంచంతో చెంచులు పోటీ పడాలని అన్నారు. ప్రతి చెంచు కుటుంబానికి పక్క గృహలు నిర్మించి అందించే విదంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, టిడిపి మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జెట్టి.వేణుగోపాల్, మైనార్టీ జిల్లా అధికార సెల్ నాయకులు కలిముల్లా, గిరిజన సంక్షేమ శాఖ అధికారి, వెంకటాపురం రాజేంద్రారెడ్డి, గిరిజన రాష్ట్ర ఎస్టీ బంజార సంఘం నాయకులు, టిడిపి నాయకులు రవినాయక్, సీనియర్ నాయకులు కొండలరావు, కురుకుంద మల్లికార్జునరెడ్డి, మైనార్టీ నాయకుడు నూర్‌మహ్మద్‌బాబు, కొట్టాలచెరువు టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు, చిరంజీవి, ఆత్మకూరు డివిజన్ అధికారులు ఆర్‌డిఓ మిరియాల దాసు, తహశీల్దార్ రత్నరాధిక, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, రూరల్ సిఐ సురేష్ కుమార్‌రెడ్డి, ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి, వివిద మండలాల ఎస్ఐలు, మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంఈఓ బాలాజినాయక్, ఎంపిపి నల్లకాల్వ తిరుపాలమ్మ, కొట్టాలచెరువు ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, విద్యాశాఖ, వైద్యశాఖ, ఎన్ఆర్ఈజిఎస్ పలు శాఖల అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సన్నకారు రైతుల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం



**ఆదోని అర్బన్, అక్టోబరు 5, ప్రభాతవార్త**

దేశంలోని సన్నకారు రైతుల సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం నిరంతరం పాటుపడుతూనే ఉంటుందని బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ,ఆదోని అసెంబ్లీ కో-కన్వీనర్ నాగరాజుగౌడ్‌లు అన్నారు. శనివారం మండల పరిధిలోని ధణాపురం గ్రామ సచివాలయంలో సర్పంచ్ చంద్రశేఖర్ ఆద్వర్యంలో 18వ విడత ప్రధానమంత్రి కిసాన్ సంవృద్ధి యోజన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18వ విడత కింద కర్నూలు జిల్లా మొత్తం లబ్ధిదారులు 2,45,252కాగా రూ.49.05కోట్లు రైతులు లబ్ది పొందారన్నారు. ఆదోని మండలం మొత్తం లబ్ధిదారులు 15,065,అమౌంట్ రూ.3.01కోట్లను రైతులు లబ్ది పొందార న్నారు. ఈ మొత్తం కూడా రైతులకు పెట్టుబడి సహాయం నిధి కింద కేంద్రప్రభుత్వం నేరుగా వారి ఖాతాల్లోకి జమచేయడం జరుగు తుందన్నారు. ముందుగా పిఎం కిసాన్ సమృద్ధి యోజన కింద విడుదల చేసినటువంటి కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం రైతులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్రకుమార్, బిజెవైఎం నాయకులు విశ్వనాథ్, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ఏఈ సతీష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అట్టహాస, ఆర్భాటంగా.. దర్మారం 'ప్రమాణ స్వీకారోత్సవం'

**: హాజరైన మంత్రి బిసి, ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సిలు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు**
**: ప్రత్యేక వాహనాల్లో రాజదాని తరలివెళ్లిన వర్గీయులు, తెలుగు తమ్ముళ్లు**
**: నిష్పక్షపాతంగా విదులను నిర్వహిస్తానంటూ ప్రమాణం చేసిన దర్మారం**
**: చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారంటూ మంత్రి బిసి, దర్మారంల కితాబు**





**డోన్, అక్టోబరు 5, ప్రభాతవార్త**

విజయవాడలో డోన్‌కు చెందిన తెలుగుతమ్ముళ్లు శనివారం సంబరాలు చేసుకున్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి) ఛైర్మన్ దర్మారం సుబ్బారెడ్డి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం బెజవాడలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి డోన్‌నుంచి దర్మారం సుబ్బారెడ్డి వర్గీయులతోపాటు తెలుగుతమ్ముళ్లు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు పలువురు పెద్దఎత్తున విజయవాడకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా విజయవాడలోని విత్తనాభివృద్ధి సంస్థ చాంబర్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి పలువురు ముఖ్యులు, రాష్ట్ర నేతలు పాల్గొనడం విశేషం.

**హాజరైన ప్రముఖులు:** దర్మారం ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్రానికి చెందిన మంత్రి బిసి జనార్దన్‌రెడ్డితోపాటు జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌యాదవ్, ఎపిఎస్ఆర్టీసి ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ, ఎంఎల్‌ఏ యార్లగడ్డ వెంకటరావు, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ తదితర ముఖ్యులు హాజరయ్యారు. అదేవిదంగా విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్లుగా కమతం కాటమయ్య, జగదీశ్వరిలు దర్మారం ప్రమాణ స్వీకారం అనంతరం డైరెక్టర్లుగా వారుకూడా ప్రమాణ స్వీకారం చేసారు.

**నిష్పక్షపాతంగా బాద్యతలను నిర్వర్తిస్తా: దర్మారం**

రాగద్వేషాలకు, బందుప్రీతికి, వర్గభేదం, స్వార్ధచింతనకు తావులేకుండా నిష్పక్షపాతంగా విదులను నిర్వర్తిస్తానని, రాజ్యాంగబద్దంగా సంక్రమించిన తన పదవికి కళంకం తెచ్చేవిదంగా విదులను నిర్వర్తించనని ఎట్టిపరిస్తితుల్లోనూ అవినీతి, అశ్రితపక్షపాతానికి తావులేనివిదంగా తనపై పెట్టిన బాద్యతలను నిర్వర్తిస్తూ రాష్ట్ర రైతాంగానికి ప్రాంతాల బేదంలేకుండా మేలుచేసేవిదంగా బాద్యతలను అంకితబావంతో నిర్వర్తిస్తానంటూ దర్మారం సుబ్బారెడ్డి విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసారు. రైతుబిడ్డగా ఆ కుటుంబనుంచి వచ్చిన వ్యక్తిగా రైతు కష్టాలేంటో తనకు ప్రత్యక్షంగా తెలుసని అంటూ నిరంతరం రైతు అభ్యున్నతికి పాటుపడతానని చెప్పారు. అనంతరం కుటుంబసభ్యులతో కలసి తన చాంబర్‌లో వేదమంత్రోచ్ఛరణలమద్య బాద్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సతీమణి మల్లీశ్వరి, సోదరులు చిన్న నాగిరెడ్డి, తనయులు గౌతంరెడ్డి, భరత్‌రెడ్డిలు సతీమణిలతోకలసి దర్మారంకు మిఠాయిలు తినిపిస్తూ ఆనందోత్సాహాలతో పాలుపంచుకున్నారు.

**బాబు మాటిచ్చాడు...**

**దర్మారం మాట నెగ్గించుకున్నాడు: మంత్రి బిసి**



ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మూడు సంవత్సరాలపాటు డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీని బలోపేతం చేయడంలో దర్మారం చేసిన కృష్టిని, ప్రయత్నాన్ని ఈ సందర్భంగా కొనియాడారు. కొన్నిసార్లు అనుకున్నవన్నీ జరగవని కొన్ని సమీకరణల నేపథ్యంలో టిక్కెట్‌ను సుబ్బారెడ్డికి ఇచ్చే పరిస్థితి లేదని తనతో చంద్రబాబునాయుడు చెప్పినప్పుడు ఒకింత బాదపడ్డప్పటికి నాకు తెలుసు సుబ్బారెడ్డి కష్టపడ్డ తీరు అతడిని ఎక్కడ ఉంచాలో నాకు వదిలిపెట్టు అంటూ చంద్రబాబు మాటిచ్చాడని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం బాబు సుబ్బారెడ్డి రాష్ట్రస్థాయిలోనే ఒక ఉన్నతమైన పదవిని కట్టబెడితే సుబ్బారెడ్డి సైతం అన్నింటిని మర్చిపోయి అధినేత చంద్రబాబు చెప్పిన ఒకేఒక మాటతో డోన్‌లో టిడిపి గెలవడానికి అహర్నిషలు కుటుంబసభ్యులందరితోపాటు ఆయనను నమ్ముకున్న వారందరూ కష్టపడి గెలిపించారని అందుకే బాబు మాటిచ్చాడు, దర్మారం మాట నెగ్గించుకున్నాడంటూ బిసి జనార్దన్‌రెడ్డి కితాబునిచ్చారు.

**సత్కారంతో దర్మారం తలమునకలు:** ప్రమాణ స్వీకారం అనంతరం దర్మారంను పలువురు పెద్దఎత్తున పూలమాలలు, దుశ్శాలువాలు, బొకేలు ఇస్తూ సన్మానాలతో తలమునకలు చేసారు. సత్కరించిన వారిలో డోన్‌కు చెందిన ఆయన వర్గీయులు మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మురళిక్రిష్ణగౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, బేతంచెర్ల పార్టీ నాయకులు షేక్షావలి ఛౌదరి, యాపదిన్నె సర్పంచ్ రామిరెడ్డి, చక్రపాణిగౌడ్, వీరాంజి, కొండపేట శేఖర్‌గౌడ్, చిన్నకాంత్, సిటీకేబుల్ కిరణ్, ఎర్రిస్వామి, కోనేటి కాశీ, బబ్లూ, బిఎడ్‌బాషా తదితరులు ఉన్నారు.

# మార్కెఫెడ్ హెడ్ డైరెక్టరుగా ప్రమాణం చేసిన లాయరు తులశిరెడ్డి



**నంద్యాల, అక్టోబరు 5, ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్ర నామినెటెడ్ పదవులో నంద్యాల తెలుగు దేశం నాయకులకు పార్టి సముచి స్థానము కల్పించడముతో రాష్ట్ర మార్కెఫెడ్ హెడ్ డైరెక్టర్లు నంద్యాలకు చెందిన లాయరు తులశిరెడ్డిని నియమించింది. దీనితో అయన శనివారము అమరావతిలో మార్కెఫెడ్‌హెడ్ ఆఫీసులో డైరెక్టరుగా ప్రమాణ స్వీకారము చేశారు అనంతరము ఇక్కడ కలెక్టరుగా పని చేసి మార్కెఫెడ్ హెడ్ కమీషనరుగా ఉన్న నజీర్‌తో ముచ్చటించారు.

# మభ్యపెట్టి సభ్యత్వ నమోదు చేయొద్దు..!



**ఆదోని, అక్టోబరు 5, ప్రభాతవార్త**

ప్రజలను మభ్యపెట్టి పార్టీ సభ్యత్వ నమోదు చేయకూడదని వైసిపి పట్టణ అధ్యక్షులు దేవా అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీకి సంబంధించిన నాయకులు, కార్యకర్తలు ఆదోని నియోజకవర్గంలోని పలు వార్డులు, గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారని ఏ పార్టీ అయినా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయొచ్చు తప్పులేదని కాకపోతే ఇక్కడ బిజెపి పార్టీ వాళ్లందరు ప్రతి ఇంటికి వెళుతూ వాళ్ల ఫోన్‌నంబర్ సేకరిస్తూ వాళ్ల ఫోన్లకు ఫోన్ చేస్తూ మీకొక ఓటిపి నంబర్ వస్తుంది ఆ నంబర్ మాకు చెప్పడం ఆ నంబర్ వస్తే మీకు కేంద్ర, రాష్ట్ర పథకాలు వస్తాయని ప్రజల్ని మభ్యపెడుతూ సభ్యత్వ నమో కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. బిజెపి సభ్యత్వం తీసుకుంటే పథకాలు వస్తాయా లేకుంటే రావా ఇది సరైంది కాదన్నారు. ప్రజలందరు కూడా గమనించి ఈ యొక్క ఓటిపి నెంబర్ ఎవరు కూడా చెప్పకండని ఏ పార్టీ అయినా సభ్యత్వం చేసుకోవచ్చు, సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఎవరు కూడా అడ్డు చెప్పరు కాకపోతే ప్రజలను మభ్యపెట్టొదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గంగాధర్, రామకృష్ణ, లక్ష్మన్న, భాస్కర్, బాబా, రమేష్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల డియస్‌పికి అదనపు యస్‌పిగా పదోన్నతి

**నంద్యాల, అక్టోబరు 5, ప్రభాతవార్తప్రతినిధి**




నంద్యాల డియస్‌పిగా పని చేస్తున్న యుగందర్‌బాబుకు అదనపు యస్‌పిగా రాష్ట్ర ప్రభుత్వం అవకాశము కల్పించింది. ఈయన విది నిర్వహణంలో ముక్క సూటిగా వ్యవహరించడము తో అయనకు అనతి కాలంలో పదోన్నతులు లబించాయి. మొదటి పోలీసు వాఖలో యస్ఐగా చేరిన ఈయనకు అనతి కాలంలోనే సిఐగా పదోన్నతి అబించింది. ఈయన సిఐగా పలు స్టేషన్‌లో పని చేశారు. అనంతరము డియస్‌పిగి అవినీతి నిరోదక శాఖలో పని చేశారు రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడిన పిదప ఈయనను నంద్యాల డియస్‌పిగా బదలీ చేశారు. దీనితో అయనకు ప్రభుత్వం అదనపు యస్‌పిగా పదోన్నతి కల్పించింది. నంద్యాలో పని చేసిన డియస్‌పిలో అనదపు యస్‌పిలుగా గతంలో చిదానందరెడ్డి కల్పించారు అలాగే నేడు యుంగదర్‌బాబుకు కూడా అవకాశము కల్పించారు. విది నిర్వహణలో ముక్క సూటిగా వ్యవహిరించే వ్యక్తులను పదోన్నతులు యదావిదిగా వస్తాయడానిక యుగందర్ బాబు లాంటి వారు నిదర్శణము.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- సబ్సిడీ పప్పుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి: టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్**

**హాలహర్వి, అక్టోబర్05, ప్రభాతవార్త;** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. ఈ మేరకు శనివారం మండలకేంద్రమైన హాలహర్విలో రైతులకు సబ్సిడీలో పప్పుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రైతులకు సబ్సిడీ పప్పుశనగ విత్తనాలు మంజూరు చేసిందన్నారు. అలాగే రైతులకు పెట్టుబడి సాయం కోసం త్వరలో రైతులకు నగదును ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. అధికారులు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వరలక్ష్మి, తహసీల్దార్ లక్ష్మి, ఏఓ శివశంకర్, టీడీపీ మండల కన్వీనర్ సుధాకర్, టీడీపీ మండల యువనేత ప్రహ్లాద్‌రెడ్డి, టీడీపీ నాయకులు శ్రీధర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# సబ్సిడీపై శనగ విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**కోడుమూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త ః** రాష్ట్ర ప్రభుత్వం రబీ సీజన్‌లో సాగు చేసుకునే రైతులకు సబ్సిడీపై శనగ విత్తనాలను శనివారం కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అందజేశారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి రైతులకు శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అందిస్తున్న విత్తన పంపిణీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ మాట్లాడుతూ రైతులకు 25 శాతంతో శనగ విత్తనాలను అందిస్తున్నామన్నారు. ఎకరాకు 40 కేజీల చొప్పున శనగ విత్తనాలను అందిస్తున్నామన్నారు. మండలానికి 2200 క్వింటాళ్ల శనగ విత్తనాలను విడుదల అయ్యినట్లు పేర్కొన్నారు.అంతేగాక రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై డ్రిప్పు,స్పింక్లర్లు, తాట్పార్లలిన్స్ అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డివిజన్ ఎడిఏ సాల్‌రెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏవిఆర్ ప్రసాదు తండ్రి రిటైర్డ్‌డిప్యుటి డైరెక్టరు మృతి

**: మంత్రి, భూమా సంతాపం**

**నంద్యాల, అక్టోబరు 5, ప్రభాతవార్తప్రతినిధి**





అంధ్రప్రదేశ్‌లయన్స్ క్లబ్‌ల సమాఖ్యమాజీ అద్యక్షులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాదు తండ్రి నంద్యాల బలిజసంఘం ప్రముఖులు రిటైర్డ్ డిప్యుటి డైరెక్టరు అప్ అగ్రికల్చర్ అన్నం సుబ్బయ్య శనివారము మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ హుటా హుటిన అక్కడకు చేరుకుని మృతికి సంతాపము ప్రకటించి ప్రసాదును ఓదార్చారు. అలాగే నంద్యాల మాజీ యంయల్ఏ భూమా బ్రహ్మనందరెడ్డి ప్రసాదకు ఇంటికి చేరుకుని సుబ్బయ్య పార్థివ దేహముపై పుష్ప గుచ్చం ఉంచి నివాళ్లు అర్పించారు.

# కొట్టాలచెరువు చెంచు గిరిజనుల భూ సమస్యలను పరిష్కరిస్తా

**: పలుమార్లు ఈ విషయంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాను**
**: అటవీ హక్కుల చట్టాలను దృష్టిలో ఉంచుకొని గిరిజనులకు భూములు సాగుకు అనుమతులు తెస్తాం**
**: జిల్లా కలెక్టర్, అటవీశాఖ అధికారులు సహకారం అందించాలి**

**ఆత్మకూరు, అక్టోబర్05, ప్రభాతవార్త:** భూమి ఉన్న సాగు చేయలేని స్థితిలో చెంచు గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యను త్వరలోనే పరిష్కరించే విదంగా కృషి చేస్తానన్ని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కొట్టాలచెరువు గ్రామంలో జరిగిన ప్రధానమంత్రి జనదన్ కార్యక్రమంలో భాగంగా గిరిజనుల భూ సమస్య ఎదుర్కొంటున్న విషయాని అధికారుల ముందు తెలిపారు. కొట్టాలచెరువు గ్రామంలో దాదాపుగా 350 ఎకరాల విస్తీర్ణం భూమిని గత ప్రభుత్వ హయంలో చెంచులకు భూ పంపిణి క్రింద పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా జిలా ్ల కలెక్టర్, రెవెన్యూశాఖ, అటవీశాఖ అధికారులు సహకారం అందిస్తే గిరిజనులు భూమి సాగు చేసుకునేందుకు ముందుకు వెళ్లే విదంగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం చెంచు గిరిజనుల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయాలు నిధులు కేటాయించిన్నప్పటికి రైతన్నలుగా భూమిలో సాగుకు దిగలేక పోతున్నారని వివరించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గంలో గిరిజన గూడెలలో భూ సమస్యలపై ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించే విదంగా కృషి చేస్తానని చెంచు గిరిజనులకు ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి భరోసా కల్పించారు.

# శ్రీఅన్నపూర్ణదేవిగా అమ్మవారు



**కర్నూలు విద్య, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీభరతమాత దేవాలయం నాగిరెడ్డి రెవిన్యూ కాలనీ నందు మూడవ రోజు శనివారం శ్రీఅన్నపూర్ణాదేవి మాతగా భక్తులకు దర్శనమిస్తు అమ్మవారు ఉదయం ప్రాతకాల పూజ, నవావరణ యంత్ర బలి, చండీ పారాయణం, నారాయణ హోమం, మహా మంగళ హారతి, సాయంత్రం నవావరణ యంత్ర అర్చన, అన్నపూర్ణాదేవి సహస్రనామార్చన, వేద స్వస్తి మహా మంగళహారతి నిర్వహించారు.

# వాగుపాలైన వరిపంట.. గుండె పగిలిన రైతన్న..!

**మిడుతూరు, అక్టోబర్05, ప్రభాతవార్త;** ఆరుగాలం కష్టపడి, మొక్కవోని ఆశతో, భూమమ్మ తల్లి మోసం చేయదని గంపెడు ఆశతో రైతన్న భూమిని నమ్ముకుని పంట సాగుచేసుకుంటేవానదేవుడు ఆగ్రహానికి వాగులు, వంకలు పొంగి రేపు మాపు చేతికి వచ్చే పంటలు కళ్ల ఎదుట వరదనీటిపాలై నాశనం అవుతుంటే చూసి తట్టుకునే దైర్యం లేక పెట్టిన పెట్బుడులు అప్పులు గుర్తుకు వచ్చి గుండెలు పగి ఆదుకునే దిక్కు ఎవరంటూ రైతుల కన్నీటి తుడిచేది ఎవరు.. మిడుతూరు మండలంలోని అలగనూరు గ్రామ పరివాహక ప్రాంతంలోని బండి ఆత్మకూరు పరిధిలోశనివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు ఏకమై వరదలు పోటెత్తి వరి పంటతో పాటు పెసర పంటలు వర్షపు నీటిపాలయ్యాయి. కొన్ని గంటల ముందు కళకళ్లాడుతూ కనపడిన పంట తెల్లవ్వారి చూసేలోగా జీవవత్సవంగా నీళ్లలో తేలేడుతుంటే ఆ నష్టాన్ని చూసి రైతన్నకంటి నుంచి రాలిన కన్నీరు వర్షపునీటిలో కనుమరుగయ్యింది. ఈ నష్టాన్ని ఎలా పూడ్చాలి, పెట్టిన పెట్టుబడులు అప్పులు ఎలా తీర్చాలి, ఈ కష్టం నుంచి గట్టెక్కెదెప్పుడు, ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఇటువంటి నష్టాన్ని నుంచి గట్టెక్కేందుకు ప్రత్యేక సాయం చేస్తే గానీ తాము కోలుకోలేమని, లేదంటే మూకుమ్మడిగా ఆత్మహత్యలకు పాల్పడాల్సి వస్తుందని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రభుత్వం వరదనీటి పాలైన పంట నష్టాన్ని అంచనా వేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అలగనూరు పొలాల పంటలతో పాటు చుట్టుపక్కల కూడా తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి పంటలన్నీ నీటి పాలయ్యాయని రైతులు వాపోతున్నారు. వ్యవసాయ అధికారులు స్పందించి ముంపునకు గురైన పంటలను పరిశీలించి రైతులు అప్పులపాలుకాకుండా ప్రభుత్వం ఆదుకోవలని కోరుతున్నారు.

